THE ANDHRA PATRIKA - MADRAS.

6 పేజీలు వెల 1 అణా.

తూర్పు జర్మనీ కమ్యూనిస్టు పార్టీ నాయకుల పశ్చాత్తాపం
—2 వ పేజీ

ఆంధ్రపత్రిక

318588

కాంగ్రెసునుంచి వెన్నెలకంటి రాఘవయ్యగారి నిష్క్రమణ
—3 వ పేజీ

Regd No. M. 1118 | సంపుటం 40 సంచిక 84 | FOUNDER - DESODHARAKA K. NAGESWARA RAO | బుధవారము 24-6-1953

జనసంఘ అధ్యక్షుడు డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ ఆకస్మిక మృతి



చికిత్సకై శ్రీనగర్ ఆస్పత్రిలో చేర్పగా మంగళవారంతెల్లవారుగట్లుఅస్తమయం: కలకత్తాలో అంత్యక్రియుల సన్నాహం

న్యూఢిల్లీ, జూన్ 23: భారతీయ జనసంఘ అధ్యక్షుడు డా॥ శ్యామప్రసాద్ ముఖర్జీ నేటి ఉదయం కాశ్మీర్ ప్రభుత్వం డిటెన్షన్‌లో తమ 52 ఏట ఆకస్మికంగా మరణించారు.

ఢిల్లీకి వచ్చిన వర్తమానాలనుబట్టి, డా॥ ముఖర్జీని నిన్న "ఫ్లూరసీ" వ్యాధితో బాధపడుతున్నందువల్ల పగలు 9 గంటలకు శ్రీనగర్‌లోని ఒక ఆస్పత్రిలో చేర్చారు. సాయంత్రం 6 గంటలకు ఆయన పరిస్థితి ప్రమాదకరంగా పరిణమించింది. అప్పుడు ఆయనలో హృద్రోగపు చిహ్నాలు కూడా కన్పించాయి. రాత్రి 10 గంటలకు పరిస్థితి అత్యంత విషమంగా తయారైంది. తెల్లవారుఝామున 3 గంటల 40 నిమిషాలకు ఆయన పరమపదించారు.

డా॥ ముఖర్జీ కుటుంబం, బంధువుల అభ్యర్థనలను పురస్కరించుకొని, కాశ్మీర్ ప్రభుత్వం ఆయన శారీరక దేహాన్ని అంత్యసంస్కారాల నిమిత్తం ప్రత్యేక విమానంలో కలకత్తాకు పంపడానికి అంగీకరించింది.

శనివారం సాయంత్రం 5 గం॥ ప్రాంతాలకు కలకత్తా చేరగలదనుకుంటున్నారు.

ఇవ్వాళ్ళ ఉదయం 8 గంటలకు శ్రీనగర్ నుంచి ఒక విమానంలో డా॥ ముఖర్జీ శారీరక దేహాన్ని అందు చాలా మందుగా కలకత్తా చేర్చడానికి వలయుల చేరతీశారు. అదిలో తమ విమానాన్ని ఢిల్లీ మీదుగా కలకత్తాకు చేరుస్తామనుకున్నారు. గాని ఇప్పుడు ఆ అభిప్రాయాన్ని పరిహరించుకున్నారు. ఇప్పుడు ఈ శారీరక దేహాన్ని ఐ. ఏ. ఎఫ్. విమానంలో పంజాబులోని ఆదంపూర్ విమానాశ్రయానికి చేర్చి, అక్కడనుండి ఒక సివిల్ విమానంలో కలకత్తాకు చేర్చాలని ప్రయత్నం చేస్తున్నారు.

డా॥ ముఖర్జీ కుటుంబం వారు కొలుకున్న వార్తను బట్టి, తీయన అరిగిన 10 12 రోజులుగా జ్వరంతో బాధపడుతున్నారు. డా॥ ముఖర్జీ మరణించుముందు టెలిఫోన్ద్వారా ఇచ్చిన సమాచారం ప్రకారం ఆయన తీవ్ర వార్త లోక మంతటా దుఃఖాన్ని తగిలింది. ఇవ్వాళ్ల కొంచెం వయంగా వుంది. జ్వరం, బాధ కొంచెం తగ్గాయి. హాస్పటల్‌లో చేర్చాను. వైద్య సహాయం బాగా వుంది. గాబరా పడవలసిన పనిలేదు. అమ్మకు చెప్పవలసింది" అనివుంది. తీవ్రంగా అయన పెద్ద అన్నగారు జస్టిస్ ముఖర్జీ వేదన పడ్డారు.

డా॥ ముఖర్జీ మరణాన్ని గురించిన వార్త తెలియగానే కలకత్తా నగరం అంతా విచారంలో, దిగ్భ్రాంతిలో మునిగిపోయింది. పశ్చిమ బెంగాలు ప్రభుత్వంవారు, కలకత్తా విశ్వవిద్యాలయంవారు, సెనెట్ సభ్యులు ఎడ్యుకేషన్

(6 వ పేజీ చూడుడు)

సింపుగా అమలోన్ ముఖర్జీ నిధిలో వున్న ఆయన స్వగృహానికి తీసుకుపోతారు. అర్ధరాత్రి తెల్లవారు ప్రజలు దర్శనం చేసుకోవడానికి, తమ అంతిమ సూర్యాదలను తెలియచేయడానికి అద్భుత వుంచుతారు. శవ ఊరేగింపు దహనసంస్కారాలు జరుగుతాయి.

డా॥ ముఖర్జీ మరణాన్ని గురించిన వార్త తెలియగానే కలకత్తా నగరం అంతా విచారంలో, దిగ్భ్రాంతిలో మునిగిపోయింది. పశ్చిమ బెంగాలు ప్రభుత్వంవారు, కలకత్తా విశ్వవిద్యాలయంవారు, సెనెట్ సభ్యులు

'కొరియాలో ఉభయపక్షాలు సమాధాన పడితేనే తటస్థసంఘం పనిచేస్తుంది'

భారతప్రధాని నెహ్రూ హెచ్చరిక: సింగ్మన్ రీకి బ్రిటన్ అధిక్షేపణ

జెనీవా, జూన్ 22: "కొరియాలో యుద్ధగ్రస్త పక్షాలు రెండూ సమాధానపడినప్పుడే, ఖైదీల మార్పిడికి ఏర్పాటుచేయబడ్డ తటస్థరాజ్యాల సంఘం పని చేయకలుగుతుంది. వివాదపక్షాలకు సమాధానం కుదరకపోతే మేము పనిచేయలేము. ఖైదీల మార్పిడి సంఘమున్నది సమాధానం కుదిరిన తరవాతనే సాధ్యమయేపరిష్కార సాధనం మాత్రమే," అని భారత ప్రధాని నెహ్రూ నేడక్కడినుంచి కైరోకు బయలుదేరుతూ, విమానాశ్రయందగ్గర మాట్లాడుతూ హెచ్చరించారు.

కొరియా మనుష్యులకు పరిష్కార మార్గం కనిపిస్తుందనే ఇంకా ఆశిస్తున్నామని అని ఆయన అన్నారు.

ఇటీవల బ్యూగ్లెస్‌ఫార్ట్‌లో నెహ్రూ అధ్యక్షతన జరిగిన యూనార్‌లోని భారత రాయబారుల సమావేశం దక్షిణ కొరియా ప్రభుత్వం యుద్ధఖైదీలను విడిచిపెట్టటమన్నది, కాలాలని యుద్ధవిరమణ ఒప్పందాన్ని భగ్నపరచటమే అని స్పష్టపరిచి ఉన్నది.

జెనీవానుంచి కైరోకు వెడుతూ వారిలో కొంతసేపు లండన్‌లో నెహ్రూ ఆగారు. అక్కడ ఆయన మాట్లాడుతూ సింగ్మన్‌రీ వర్తమానపత్రికలకు చాలా కలతకలిగించిందని ఆయన అన్నారు.

బ్రిటన్ అధిక్షేపణ

లండన్, జూన్ 23: సమితి అధికారాన్ని దౌర్జన్యంతో భిక్కరించి యుద్ధఖైదీలను విడుదల చేసినందుకు బ్రిటన్ దక్షిణ కొరియా పట్ల తీవ్ర అధిక్షేపణ కలిగిందని ప్రధాని చర్చిల్ నేడు కామన్స్‌లో పల్లడించారు.

సింగ్మన్ రీ వర్తమాన చాల ప్రమాదభూయిష్టమయిందనీ, ఈ సమ్మెత దౌర్జన్యపు వర్తమాన జరక్కపోతే కొరియాలో ఒప్పందం కుదిరి ఉండేదనీ, కొరియా సంతతినీ జయించి రీకట్టవెడతామని కామన్ మాట విమా ఇవ్వలేదనీ చర్చిల్ ఉద్ఘాటించారు.

మొత్తం 88 వేల యుద్ధ ఖైదీలలో దాదాపు ఎనిమిది తొమ్మిది వేలమంది మాత్రమే ఇప్పుడు సమితి కాపలా కింద ఉన్నదనీ, ఖైదీల విడుదలలో సమితి అధికారులు లాలూచీ అయినారనటం అవ్యాయమనీ కూడా ఆయన అన్నారు.

ఇండియా - ఇరాకుల వ్యాపార ఒడంబడిక

న్యూఢిల్లీ, జూన్ 23: ఇండియా ఇరాకులు మే 6 వ చేసుకొన్న వ్యాపార ఒడంబడికను ఉభయ ప్రభుత్వాలూ ఆమోదించినట్లు ఇవ్వాళ వాణిజ్య పారిశ్రామిక శాఖవారు ప్రకటించారు.

భారత సైన్య అభివృద్ధి తీరు తెన్నులు

సర్వసేనాని వివరీకరణ

కలకత్తా జూన్ 23: భారతదేశ సాయుధబలగాలను రక్షణ ప్రధానంగా పెంపొందించడం జరుగుతున్నదనీ, కనుక వాటి అవసరాలూ, కర్తవ్యం పరిమితి సైతమనీ భారత సర్వసేనాని జనరల్ కాశేంద్ర సింహజీ అన్నారు.

మన సాయుధబలగాలకు కలనిక లఘుపాధాలలో సూటికి 80 వంతులు ప్రస్తుతం దేశంలోనే పుట్టిత్తి అవుతున్నాయనీ, మిగతా 20 వంతులు విదేశాల నుంచి దిగుమతి అవుతున్నాయనీ టాంకులు, విమానాలు మొదలైన భారీపరికరాలను కూడా మన దేశంలోనే ఉత్పత్తి చేసే రోజు త్వరలో నే కాగలదనీ అన్నారు. మన సైన్యం విషయంలో ప్రభుత్వం సైనిక జాతులు తదితర జాతులలో అన్ని విభేదం ఎంతమాత్రం పాటించటం లేదనీ, కూడా ధారంగా పర్వతీయ ప్రాంతీయ వర్గం ఏమీలేదనీ కూడా ఆయన అన్నారు. సైన్యాన్ని క్రమేణా స్వయం సమగ్రం చేయడమే ప్రభుత్వ విధాన మన్నారు.

బెంగాలులో గోధుమల ధర తగ్గింపు

ఆహార మంత్రి కిద్వాయి ప్రకటన

కలకత్తా, జూన్ 23: పశ్చిమ బెంగాలులో ఇప్పటి గోధుమలు మనుగు 1 కి రూ. 14/-లకు లభించకలవని భారత ఆహార మంత్రి రఫీ అహ్మద్ కిద్వాయ్ ఇవ్వాళ ప్రకటించారు. ఇప్పటి ధర రూ 17-12-0 కాత్తసరకు రావటంతో మే కొత్త ధర అమలులోకి వస్తుంది.

కిద్వాయి ఈ రాత్రి ఢిల్లీ బయలు దేరడానికి ముందు రాష్ట్ర ఆహారపరిస్థితిని గురించి ముఖ్యమంత్రి, ఆహారమంత్రులతో సంప్రతించారు.

కమ్యూనిస్టు జాయకులు కొందరు కిద్వాయిని కలుసుకొని కొన్ని ప్రాంతాలలో పరిస్థితులు విరుగుకోడం అధ్వాన్నంగా వున్నాయని చెప్పారు. కిద్వాయి వారితో ఆ ప్రాంతాలలో పర్యటిస్తానన్నట్లు వారు చెప్పారు. ప్రభుత్వం కనక ఆహార విధానాన్ని మార్చుకోవలసే తమ పార్టీ రాష్ట్రవ్యాప్త ఉద్యమం ప్రారంభిస్తుందన్నారు.

మదరాసు పల్లెవాళ్ళు

బందరులో ఒడ్డుపట్టిన వైనం

బందరు, జూన్ 23: మదరాసు సముద్రతీరంలో చేపలు పట్టడానికి తెప్పలపై వచ్చి మకాం పెట్టిన సుమారు పల్లెవాళ్లు, తమ తెప్పలతో బందరు రేవులో తేలారు. మచిలీపట్నం సర్కిల్ ఇన్స్పెక్టరు బందరుద్దికాగాను వచ్చి, వాళ్ళను వైద్య పరీక్ష నిమిత్తం జనరల్ ఆస్పత్రికి తీసుకొని వచ్చారు. వీరు మరి ఆరోగ్యంగానే ఉన్నారు. వారిలో పిల్లలు మనిషన్నారు, కోడలుల్లు, పేరాటన్, పెరుమాళ్ళు వైద్యలింగం పేర్లు గల కొడ్డుపట్టిన సంగతి మదరాసు రేవు అధికారులకు తెలియపరచబడింది.

ప్రభుత్వానికివచ్చిన వర్తమానం

మద్రాసు, జూన్ 23: మద్రాసు కొస్తామంటి కప్పి పోయిన జాలరి వాళ్ళలో అయిదుగురు ఇవాళ ఉదయము బందరుకోస్తాదగ్గర కొట్టుకు రాబడ్డారని విస్తారిస్తిలో తెలిసారనీ, వారిని పోలీసులు కనుక్కొని ప్రథమ చికిత్సను ఇస్తున్నారనీ, మద్రాసు ప్రభుత్వానికి వార్త వచ్చినట్లు ఆ ప్రభుత్వప్రతినిధి తెలియజేశారు. 60 మంది వైనా జాలరివాళ్ళు కనబడడం లేదు. తప్పిపోయారని వార్త వచ్చినవనీ, 11 మంది మరణించినవనీ వార్తలు వచ్చినట్లు తెలిసింది.

సాయుజ్య సమస్య పరిష్కార సూచనలు

పాక్‌ప్రధాని మహమ్మదాలీ ఆశాభావం: నజీబ్‌తో దాదాపు రెండుగంటలపాటు చర్చ

కైరో, జూన్ 23: ఈజిప్టు అధ్యక్షుడు జనరల్ నజీబ్‌తో రెండుగంటల పాటు సమావేశాలు జరిపి, అయిటకు వచ్చిన అనంతరం పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ పాక్ ప్రధాని మహమ్మదాలీ, సూయజ్ కాలువను గూర్చి బ్రిటన్ ఈజిప్టుల మధ్యవున్న తగాదా పరిష్కారం కాగల మార్గాలు ఎక్కువగా వున్నట్లు తన కవి విశ్వాసం కల్గుతున్నదని చెప్పారు.

లండన్‌లో నేను జరిపిన సమావేశాల వల్ల నేను, ఇప్పుడు ఇప్పటి జనరల్ నజీబ్‌తో జరిపిన సమావేశాల వల్ల నేను మాకు అట్టి విశ్వాసం కలుగుతున్నదని అని ఆయన ఈ విలేఖరులతో అన్నారు.

మీరు కొత్తగా వాన్ని మరికొంచెం విడమరచి చెప్పవలసిందిగా విలేఖరులు ఆయన్ను కోరారు. కాని ఆయన అట్లా చేయడానికి నిరాకరించారు.

ఈ రోజున ఈ పాకిస్తాన్ ప్రధాని విదేశాంగమంత్రులు ఈజిప్టు అధ్యక్షుడితో రెండుగంటలపాటుమంతనాలు జరిపారు. ఆ అనంతరం పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ జనరల్ నజీబ్ కాను ఈ రోజున సూయజ్ కాలువను గూర్చి పరిష్కారం కనుగొనగలమని నమ్మకం కలిగిందని మహమ్మదాలీ వ్యక్తం చేశారు. సూయజ్ సమస్య ఈ సంప్రదింపుల్లో వచ్చిందా! అని అడిగా, అది చాలా ముఖ్యమైన విషయం. కాక ఏమౌతుంది. అని ఆయన సమాధానం ఇచ్చారు.

ఈ సమావేశంలో మహమ్మదాలీ కాయిరో వెళ్ళి ప్రధానుల పక్షాన ఆంగ్లో ఈజిప్షియన్ తగాదాను పురస్కరించుకొని జరిగిన చర్చల వైఫల్యాన్ని జనరల్ నజీబ్ ఎలా పరిచినట్లు తెలుస్తున్నది. ఈ సమస్యను ఈజిప్టు సర్వం సమాధికారానికి వెబ్బతీసలని తీరిగా పరిష్కరించడం యోగ్యంగా ఈ కాయిరో వెళ్ళి ప్రధానుల పక్షవాదు నిశ్చయం చేసినట్లు సీలోన్ ప్రధాని డడీ సేనానాయకే నిన్న కొలంబోలో పత్రికా విలేఖరులతో అన్నమాటలనుబట్టి వ్యక్తం అవుతున్నది. ఈయన అన్న తీరుమాటలనుబట్టి నెహ్రూ, మహమ్మదాలీలు చేస్తున్న కృషిని పురస్కరించుకొని, తిరిగి ఆంగ్లో-ఈజిప్షియన్ చర్చలు వెంటనే ప్రారంభం కావచ్చునని ఇప్పటి అధికారవర్గాలవారు భావిస్తున్నారు.

పోతే నేడు ఇప్పటి జరిగిన ఈ పత్రికా విలేఖరుల గోష్ఠిలో పాక్ ప్రధాని మహమ్మదాలీ మధ్య ప్రాచ్య రక్షణ మండలిపథకాన్ని గూర్చి కూడా కొంత ప్రసంగించారు. మధ్య ప్రాచ్య దేశాలను ఒక సంఘంలోనికి తీసుకొని, సమిష్టి రక్షణ పద్ధతిని ఒకరక్షణ సంఘాలన్ని నిర్మించవలసిన అవసరం వుంది. అయితే అది ఏరకంగా వుండాలి, ఎట్లా వుండాలి అంటే నేను ఇప్పుడు చెప్పలేను అని ఆయన అన్నారు.

ఈజిప్ట్ ప్రధాని నేడు జనరల్ నజీబ్‌ను కూడా సమావేశం అయినప్పుడు, బ్రిటిష్‌ఫార్ట్‌ది ఎత్తివేసి, కాలువలోనికి కలుసుకొని ఆయనతో 40 నిమిషాలు సమావేశమై జరిపారు. గత వారంలో పాక్ విదేశాంగమంత్రి జఫ్రుల్లా తీయనతో సుదీర్ఘాలు జరిపి వున్నారు. నేడు జనరల్ నజీబ్‌తో సుదీర్ఘాలు పూర్తిచేసుకొని పోకూడా ఈ మహమ్మదాలీ ఆయన్ను కలిసి ఆరోగ్యం బాగా వుందో లేదో మాకు తెలుసుకొంటి." అన్నారు.

చేతు నెహ్రూ ఇప్పటికి వచ్చిన సందర్భంలో జనరల్ నజీబ్ పిరిదర్శి తోను సూయజ్ ప్రాంతం తగాదాను గూర్చి చర్చించగలరని అనుకుంటున్నారు. ఈ సూయజ్ వ్యవహారాన్ని ఈజిప్టుకు, బ్రిటన్‌కు సంతృప్తికరంగా పరిష్కరించడ కష్టమైన గట్టి

(6 వ పేజీ చూడుడు)

డా॥ ముఖర్జీ మరణించిన వార్తను తెలిసి ఉదయం అరుగంటలకు కాశ్మీర్ ప్రభుత్వం ఆయన అన్నగారు జస్టిస్ ముఖర్జీకి ఫోనుద్వారా అందజేసింది. అంతేకాకుండా ఒక్కమనిషి, కారులో అడిగినా చెప్పకుండా వెళ్లిపోయినాడు. మీ తమ్ముని శారీరక దేహాన్ని ఏమి ఏమిచేయమంటారో షేక్ అబ్దుల్లా తెలుసుకోదలుచుకున్నారు అనిమాత్రం ఆ వచ్చిన వ్యక్తి జస్టిస్ ముఖర్జీని అడిగారు. ఈ వార్త విని దిగ్భ్రాంతిని పొంది, వెంటనే డా॥ బి. సి. రాయ్‌ని ఫోనుద్వారా పిలిచి, ఈ వార్త నిజమేనా? అని జస్టిస్ ముఖర్జీ అడిగారు. డా॥ రాయ్ నిజమేనని సమాధానం ఇచ్చారు. ఆ అనంతరం పోయినవారం నాడు డా॥ శ్యామ ప్రసాద్ ముఖర్జీ ఇచ్చిన పట్టు వచ్చిన పై తంతివార్త అందింది.

డా॥ ముఖర్జీ శారీరక్షేమదేహం దేశం విమానాశ్రయానికి చేరగానే ఏమి చెయ్యాలో, ఆ విధాన్నాన్నీ గూడా పూర్తి చేయబడుతున్నాయి. తత్కారణం ఇప్పుడు చేరగానే ఒక బందులో శిల్పాను అరెస్టు చేశారట. లాకప్‌లో నుండూ బయటకు తూడిపుంచా కొట్టిందుకు సమర్థుడు ప్రొద్దుటికి అతడు చనిపోయినట్లు తెలిసింది.

విదేశాలనుంచి చక్కెర దిగుమతికి నిర్ణయం

సుంకం సగానికి తగ్గింపు

న్యూఢిల్లీ, జూన్ 22: వంటదారను విదేశాలనుంచి దిగుమతి చేసేందుకు అనుమతించడానికీ, వంటదారపైదిగుమతి సుంకాన్ని హుండ్రెడు వెయిటు 1 కి రూ. 14-14-0 నుంచి రూ. 7/-లకు తగ్గించడానికీ భారత ప్రభుత్వం నిశ్చయించారు. దేశంలో వంటదార ధరల పెరుగుదల దృష్ట్యా ఈ నిర్ణయం చేశారు.

ఈ విషయాన్ని ఇవ్వాళ ప్రత్యేక గెజిట్ ద్వారా వెల్లడించారు.

దిగుమతి వ్యాపారస్థులు, భారీ వ్యాపారస్థులు వంటదారను విస్తారంగా వాడే సంస్థల వారూ దిగుమతి లైసెన్సుల కోసం దిగుమతుల కంట్రోలుకు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

ఇటీవల కొలది వారాలుగా వంటదార పెరిగి పోతూవచ్చింది. మణుగు 18 రూ. 33/ల వరకూ పెరిగినట్లు కనపడింది. రూ 27/-ఆ ఉత్పత్తిదారుకు వ్యాయమైన ధర. ఈ పెరుగుదల ముఖ్యంగా బొంబాయి, మద్రాసులలో కనిపించింది. దీనిని అరికట్టేందుకే ఈ కొత్త నిర్ణయం చేశారు. రెండు మూడాలలో 6 వేల టన్నుల వంటదారను దిగుమతి చేయగలవానికే లైసెన్సు లిస్తారు. అది బొంబాయి, మద్రాసు రేవులకే తెప్పించాలి.

పోర్చుగీసు పోలీసుల దురాగతం

బొంబాయి, జూన్ 23: పోర్చుగీసు ప్రభుత్వాన్ని దానిలోనివారినీ ఉద్యోగులనూ విమర్శిస్తూ మాటలాడినందుకాని కిల్వా అనే భారతీయ గ్రామ పెద్దని దామన్‌లోని పోర్చుగీసు పోలీసులు కొట్టి చంపినట్లు ఇక్కడి అధికారవర్గాలకు తెలియవచ్చింది. పోర్చుగీసు గవర్నరుకు చేసిన ఒక విందులో కిల్వాను అరెస్టు చేశారట. లాకప్‌లో నుండూ బయటకు తూడిపుంచా కొట్టిందుకు సమర్థుడు ప్రొద్దుటికి అతడు చనిపోయినట్లు తెలిసింది.

రష్యాలో విదేశీయుల సంచారంపై నియమాల సడలింపు: మాస్కో ప్రకటన

మాస్కో, జూన్ 22: రష్యాలో ఐరోపాఖండస్థమైవున్న భాగాల్లోను, యురాల్స్, వైలో రష్యా, కాకసస్, మధ్య ఆసియా ప్రాంతాల్లోను విదేశీయులు తిరగడానికి వీలు లేకుండా విధిస్తున్న విధినిషేధాలను కొంత భాగం సడలిస్తున్నట్లు రష్యాప్రభుత్వం నేడు మాస్కోలోని సర్వ విదేశ రాయబారి కార్యాలయాలకు ప్రాతిపదికంగా తెలియజేసింది.

ఈ విధినిషేధాల సడలింపు మాస్కో ప్రాంతానికి మాత్రం అనుమతించబడదు. ఇప్పుడు ఈ ప్రయాణ సౌకర్యాలు విదేశీయులకు మాస్కోనుంచి 40 కిలోమీటర్లు మించిపోవు. అయితే ఈ 40 కిలోమీటర్ల హద్దుల్లో కొన్ని విధి నిషేధాలు తొలగింపబడినాయి.

1948 సెప్టెంబరులోను, 1952 మే నెల 19 వ తేదీనాడున్నూ ఈ ప్రభుత్వం విదేశ ప్రయాణీకులమీద విధిస్తున్నట్లు ప్రకటించిన సర్వమైన విధి నిషేధాలను ఇప్పుడు తొలగించడానికి నిశ్చయించుకున్నట్లు, ఈ ప్రభుత్వం కాలూకు విదేశాంగ శాఖవారు నేడు అత్యంత విధిత చేశారు రాయబారి కార్యాలయాల వారికి తెలియజేశారు. ఇవి తొలగించబడిన విదేశీయులు ఇప్పుడు యుక్రైన్‌లో కీవ్, పోలాండ్‌లో మిన్‌స్క్, మధ్య రష్యాలో టాంబోవ్, పెమర్కండ్, బోఖారా ప్రభృతి నగరాలకు పోవచ్చు రాకచ్చు. ఓల్గా నది పొడుగునా వున్న దేశంలోను, పోలియట్ మధ్య ఆసియా అంతటా మున్నూ ఇప్పుడు నిర్నిరోధంగా విదేశీయులు తిరగవచ్చు.

భారతదేశ ఆర్థికస్థితి

— దేశముఖ్ అభిప్రాయం

పూనా, జూన్ 22: ఇరవై తొలి పెటుపలి దేశాల ఆర్థికపరిస్థితులు అమెరికా ఆర్థికవ్యవస్థపై ఆధారపడి వున్నాయనీ, శాంతి ఏర్పడిన ఫలితంగా అమెరికాలో దిగుదల ఏమీ లేకపోయినట్లయితే భారతదేశం తన ఆర్థికపరిస్థితి గురించి ఆందోళనపడవలసి వుంటుందనీ భారతఆర్థికమంత్రి చింతామణి దేశముఖ్ ఇవ్వాళ ఇక్కడ అన్నారు.

మహారాష్ట్ర వాణిజ్య మండలివారు దేశముఖ్ దంపతులకు సత్కారంచేసి, స్వాగతపత్రం సమర్పించారు దానికి సమాధానమిస్తూ దేశముఖ్ ఇల్లా అన్నారు: ప్రస్తుతం వర్తక వ్యాపారాలలో అమ్మేవాళ్ళది పైచేయిగా వుండడంపోయి కొనేవాళ్ళది పైచేయిగా పరిణమిస్తూవుంది. ఈ తరుణంలో ధరలస్థాయిని ఒక ప్రమాణంలో వుంచేందుకు ప్రయత్నించాలి. లేకపోతే వ్యవహారం సజావుగా సాగదు. అమెరికా సహాయంకూడా అధికమవుతుందంటున్నారు. కాని అదెంత వుంటుందో నిశ్చయంగా చెప్పటానికి వీలులేదు.

పరిశ్రమలకు కొంత సదుపాయం చేయాలన్నదానికి సమాధానంగా, పన్నుల విచారణసంఘం నివేదిక వస్తేకాని కాస్తోకూస్తో చెప్పలేమన్నారు.

జాతీయ గృహ నిర్మాణ బిల్లు

పార్లమెంటులో ప్రవేశపెట్టే సూచన

హైదరాబాదు, జూన్ 23: గృహనిర్మాణ విధానం విషయంలో దేశమంతటా ఏకరూపతను రూపొందించటానికి భారతప్రభుత్వంవారు పార్లమెంటులో జాతీయ గృహ నిర్మాణ బిల్లు ఒకటి ప్రవేశపెట్ట నుద్దేశిస్తున్నారని ఒక కాబోయే అధికారవర్గంనుంచి ఇవ్వాళ తెలియవచ్చింది.

హైద్రాబాదులో పంచాయతీల వృద్ధి

ఈ ఏడాదికి కార్యక్రమ నిరమణ

హైదరాబాదు, జూన్ 23: సంస్థానంలో పంచాయితీల సంఖ్యను పెంచడానికి చేసుకొన్న పథకాన్ని హైదరాబాదు ప్రభుత్వంవారు ఆర్థిక కారణాలనుబట్టి ప్రస్తుత సంవత్సరానికి అదులజరుపజాలదని ఇవాళ ఇక్కడి అధికారవర్గాలు తెలియజేశారు. ప్రభుత్వంవారు ల్యాండు రెవిన్యూలో నూటికి 15 వంతుల పన్నుదీయాల్సే స్థితిలో లేరు. ప్రభుత్వంనుంచి ఆర్థిక సహాయం అపేక్షించని పద్ధతిలో గ్రామస్థులే స్వయంగా పంచాయితీలను ఏర్పాటు చేసుకొని పరిపాలనలో అట్టి కృషికి ప్రభుత్వంవారు తగిన ప్రోత్సాహమిస్తారు. నిరుడు సంస్థానంలో 1012 పంచాయితీలు స్థాపించబడ్డాయి.

తుంగభద్ర ప్రాజెక్టు నిర్మాణం ముగింపు

జులై 1 నుంచి హైద్రాబాద్, మద్రాసు దిశలకు నీటిసప్లయి ప్రారంభం

హైదరాబాదు, జూన్ 22: మద్రాసు, హైదరాబాదు ప్రభుత్వాల సంయుక్త కృషిఫలితమైన 6007 అడుగుల నిడివిగల తుంగభద్ర డాము నిర్మాణం పరిపూర్ణమయినదనీ పూర్తి అయిపోయినట్లు ఇవాళ ఇక్కడ అధికారవర్గాలు తెలియజేశారు.

ఒక్కొక్కటీ 60 అడుగుల పొడవూ, 15 అడుగుల ఎత్తూ గలిగి రెండు దిండే పద్ధతిని వున్న 33 మరక తలుపుల నిర్మాణమున్ను, డాము పైభాగంలో 22 అడుగుల వెడల్పుగల రోడ్డు నిర్మాణమున్ను మిగిలిన ఈ ఏడాది లోపలే పూర్తి అవుతాయి. ఈ మరక తలుపులు ప్రస్తుతంమద్రాసులో తయారవుతున్నాయి.

కాలువలు మూడూలు పూజాపుర పొన్నాదికర జరిపి రేపు జూలై 1 వ తేదీనాడు మద్రాసు, హైదరాబాదు-రెండు వైపులవారూ పూర్తి అయిపోయినట్లు ఇవాళ ఇక్కడ అధికారవర్గాలు తెలియజేశారు.

యథావిధి ప్రారంభోత్సవం పెద్ద ఎత్తున తర్వాత జరుగుతుంది. బహుశా ప్రధాని నెహ్రూగారే ఆ ప్రారంభోత్సవం జరుపుతారు.

ఈ డాము నిర్మాణానికైన ఖర్చును ఉభయ ప్రభుత్వాలూ సమానంగా పంచుకొన్నాయి. ఈ డాము నిర్మాణానికి హైదరాబాదు ప్రభుత్వం ఇంత

(6 వ పేజీ చూడుడు)

గంటల పంచాంగం

శ్రీ విజయ సం॥ జ్యేష్ఠ శు॥ ద్వాదశి
1958 సం॥ జూన్ 24 బుధవారం
జు॥ ద్వాదశి ప 11-39 విశా ప 11-50
సూర్యం ప 8-58 ల 5-31 కు.
శు॥ త్రయోదశి జూన్ 25 గురువారం
శు॥ త్రయోదశి ప 11-19అనూ ప12-12
సూర్యం పూ 5-45 ల 7-21 కు.

ఆంధ్రపత్రిక

ఒకటేయని యెంచరించిన పరిపాలన
యత్రియమగు శక మహమంబున కగి ల
కొరంబడ నవిపేయమునకి కరాయలను
పరమధర్మపరమం కెల్గ-(మహాసాధకము)

శ్రీ విజయ సం॥ జ్యేష్ఠ శు॥ ద్వాదశి
బుధ వారం

డాక్టర్ ముఖర్జీ

డాక్టరు శ్యామప్రసాద్ ముఖర్జీ ఆకస్మిక మరణవార్త అశనిపాతమువలె వచ్చినది. డాక్టర్ ముఖర్జీ ఇప్పటికి 42 రోజులుగా కాశ్మీరు ప్రభుత్వ 'ఖైదీ'గా వుంటున్నారు. మే 11 వ తేదీన కాశ్మీరు ప్రభుత్వం డా॥ ముఖర్జీని నిర్బంధించింది. ఇంతవరకు ఆయనపై ఎట్టినేరారోపణ చేయలేదు. శ్రీనగర్ ప్రభుత్వ 'నిషేధాజ్ఞ'ను ధిక్కరించి వచ్చినందుకు అరెస్టుచేసిన అధికారులు న్యాయస్థానంలో ఆయనపై నేరాన్ని ఆరోపించి విచారణ జరిపించవలసియుండెను. అధికారులు అట్లు చేయలేదు. కాశ్మీరు హైకోర్టులో "హేబస్ కార్పస్" దరఖాస్తును వాకిలు చేయాలని న్యాయవాది త్రివేది ప్రయత్నించారు. కాశ్మీరు ప్రభుత్వం త్రివేదీగారికి డాక్టర్ ముఖర్జీని దర్శించడానికికూడా అనుమతివ్వలేదు. వీటన్నింటి వల్ల వ్యక్తమౌతున్న విషయం ఒక్కటే. డా॥ శ్యామప్రసాద్ ముఖర్జీ విషయంలో కాశ్మీరు ప్రభుత్వం న్యాయశాస్త్రాన్ని కూడా నిర్లక్ష్యం చేసి కేవలం కార్పణ్యంతో ప్రవర్తించిందని.

డాక్టర్ ముఖర్జీ ఆరోగ్య స్థితిని గురించి మొట్టమొదటి వార్త వచ్చిన 24 గంటలకే ఆయన మరణించుట సంభవించినది. సోమవారం వారిని ఒక నర్సింగ్ హోంలో చేర్చారు. మంగళవారం ఉదయం వారు మరణించారు. వ్యాధి ఇంత ప్రమాదమైనదని అధికారులు గుర్తించనే లేక పోయినారా? డాక్టర్ ముఖర్జీపై ఖచ్చితమైన నేరాన్ని ఆరోపించ లేకపోయినట్లయితే కాశ్మీరుప్రభుత్వం వారిని నిర్బంధంగా విడుదలచేసి వుండవలసింది. కాశ్మీరు ప్రభుత్వం డాక్టర్ ముఖర్జీ ఆకస్మిక మరణమునకు సంబంధించిన పూర్తి వివరములను వెల్లడించ డమే గాక, ఇందుపై విచారణ జరిపించుట కూడా అవసరమగుచున్నది.

డాక్టర్ ముఖర్జీ నిర్యాణం వల్ల భారతదేశం ఒకప్రముఖ ప్రతిభావంతుడైన రాజకీయ నాయకుని కోల్పోయినది వారి రాజకీయాభిప్రాయములతో ఏకీభవించనివారు కొందరుండవచ్చును. కాని విద్యారంగంలో డాక్టర్ అనుతోష్ ముఖర్జీ సంపాదించిన పేరు ప్రఖ్యాతులను రాజకీయరంగములో డాక్టర్ శ్యామప్రసాద్ ముఖర్జీ సంపాదించారు. క్రిందటి ఎన్నికలనుండి డాక్టర్ ముఖర్జీ అనుసరిస్తున్న విధానం అధికారంలో వున్న వారికి కంటకంగా వుండవచ్చును అయినా వారి దేశభక్తి నిరుపమానమని అంగీకరించక తప్పదు.

కాశ్మీరు విషయంలో వారు సాగించిన ఉద్యమం మతతత్వ జనితమని కొందరు విమర్శించారు. కాని ఇటీవల ఔటూల్‌లో జరిగిన ప్రజా సోషలిస్టు పార్టీ సభలో ఆచార్య కృపలానీ వెల్లడించిన అభిప్రాయాలను గమనించిన జమ్మూ ఆందోళన మతతత్వ ప్రేరితము కాదని స్పష్టం కాగలదు. అధికారంలో వున్న వారు ఈనాటి వరకూ ఈ సత్యాన్ని గుర్తింప లేకపోవడం అత్యంత శోచనీయం.

రాజ్యాంగపరిషత్తు సభ్యుడుగా, పార్లమెంట్ సభ్యుడుగా, అంతఃపూర్వం కాశ్మీరిక మంత్రివర్గ సభ్యుడుగా డాక్టర్ ముఖర్జీ నవభారత నిర్మాణానికి చేసిన సేవ అపారమని వారి ప్రతిపక్షం లైనా అంగీకరించక తప్పదు. వంగ రాష్ట్ర రాజకీయ మందు డాక్టర్ ముఖర్జీ వహించిన ప్రముఖపాత్ర చరిత్రప్రసిద్ధము

యాభై రెండవ ఏటనే డా॥ ముఖర్జీ పరలోక గతుడగుట దేశ దురదృష్టము అనేక క్లిష్ట సమస్యలు దేశాన్ని ఎదుర్కొంటున్నవి. వాటి పరిష్కారంలో వారి ప్రతిభ, సౌజన్యం, రాజనీతిజ్ఞత ఎంతగానో ఉపయోగపడేది. జమ్ము సమస్యాపరిష్కారానికి కాశ్మీరు ప్రధానితో సంప్రతింపులు జరుపుటకు వెళ్లిన డా॥ ముఖర్జీ శ్రీనగర్‌లోనే ప్రాణం విడుచుట విధివైపరీత్యములలో ఒకటైపోయినది. నవభారత చరిత్రలో డా॥ ముఖర్జీపేరు చిరస్థాయిగా వుండి పోగలదు. పరమేశ్వరుడు వారి ఆత్మకు శాంతి కొనంగుగాక!

సరిహద్దు తగాదాలు

ఆంధ్రరాష్ట్ర సరిహద్దు వివాదాలు వికృతిరూపం దాలుస్తున్నవి. ఈ పరిస్థితికి కొంత వరకు కేంద్ర ప్రభుత్వము, పూర్తిగా ఆంధ్ర నాయకులు బాధ్యత వహింపవలసియున్నది. మద్రాసు రాష్ట్రంలోని నిర్వివాద ఆంధ్రప్రాంతములతో రాష్ట్రాన్ని ఏర్పరుస్తామని కేంద్రప్రభుత్వం క్రిందటి ఆరు సంవత్సరాలుగా స్పష్టం చేస్తూవచ్చెను. వివాద ప్రాంతాల్లో ఆంధ్ర రాష్ట్ర సరిహద్దులు సరిహద్దు నిర్ణాయక సంఘం ద్వారా సరిహద్దులు నిర్ణాయకసంఘం ద్వారా సర్దుకోవచ్చునని స్పష్టం చేస్తూ ఒకసంయుక్త ప్రకటన జేయడం మంచిది. మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ రాజగోపాలాచారిగారు ఇదివరకే ఇట్టి విజ్ఞప్తి చేశారు. అయితే ఆంధ్ర, తమిళ నాయకులు సంయుక్తంగా ఇట్టి ప్రకటన చేసిన సరిహద్దుల సమస్య న్యాయంగా పరిష్కారం కాగలదనే విశ్వాసం తమిళనాడులోని ఆంధ్రులకూ, ఆంధ్ర రాష్ట్రంలోని తమిళులకూ కలగవచ్చును

ఆంధ్ర ప్రదేశ కాంగ్రెస్ సంఘమూ, ఆంధ్ర నాయకులు ఈ సమస్యల విషయంలో ప్రస్తుతపు నిర్లిప్త ధోరణిని వదిలి, నిర్మాణాత్మకమైన విధానాన్ని అనుసరించగలరని ఆశిస్తున్నాం ఈ ఆందోళన ఈ విధంగానే కొనసాగుతూవున్న రాష్ట్రం ఏర్పడిన తరువాత ఈ సమస్యలు మరింత క్లిష్టం కాగలవు.

దిగితేగాని లోతు తెలియదు

కాశ్మీరు రాజధానిని ముందు నిర్ణయించి, తర్వాత అక్కడ రాజధాని ఏర్పాటుకుగల సౌకర్యాలు ఏమున్నవో చూడాలని శంకరరెడ్డిగారు, సంజీవరెడ్డిగారు, ప్రకాశంగారూ త్వరలో వెళ్తున్నారు.

రాజధానివల్ల రాయలసీమ రాజకీయంగా ఆర్థికంగా బాగుపడగలదు

ప్రొద్దుటూరు సభలో శ్రీ సంజీవరెడ్డి ఉద్ఘాటన

ప్రొద్దుటూరు, జూన్ 23: ఆంధ్ర రాష్ట్ర రాజధాని కర్నూలుపట్టణమును నిర్ణయించినందులకు ఆంధ్ర నాయకసభ్యులను అభినందిస్తూ లూ నిర్ణయాన్ని కేంద్ర ప్రభుత్వం నిర్మొహమాటంగా అమలుపరచాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతూ; నిన్న సాయంకాలం కుందనరాజాత్యుల క్లబ్బు ఆవరణలో జరిగిన బహిరంగసభలో పిలుపునిచ్చారు.

1954 లో రాయలసీమకు ప్రత్యేక విశ్వవిద్యాలయం తిరుపతిలో నెలకొల్పబడెనని కోటపరుచుకోగా తీర్మానం చేశారు.

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు సంఘ సభ్యులు శ్రీ నీలం సంజీవరెడ్డి, పట్టిపట్టు కొల్లాపూర్యులు శ్రీ ఎన్. రంగారెడ్డి, గౌతులు లూ పట్టణానికి విచ్చేసిన సందర్భమున లూ సభ రేపు ఏర్పాటు చేయబడింది. సభకు శ్రీ గాడిచర్ల హరిసర్వోత్తమరావుగారు అధ్యక్షత వహించారు. ప్రేయోతులు శ్రీ. అదిసా రాయణరెడ్డి ఎం. ఎల్. ఎ పి. వెంకటసుబ్బయ్య ఎం. ఎల్. ఎ, శ్రీ. పి నాగిరెడ్డిగారలు సభలో పాల్గొన్నారు.

సంజీవరెడ్డిగారి ప్రసంగం

కర్నూలులో రాజధాని నిర్ణయాన్ని రాయలసీమ ప్రజ వ్యతిరేకిస్తున్నదన్న ప్రచారం జరుగుతున్నదని, వ్యయంగా లూ విషయాన్ని తెలుసుకోవానికే రాయలసీమ జిల్లాలలో తాను పర్యటిస్తున్నానని సంజీవరెడ్డిగారు చెప్పారు.

కర్నూలును రాజధానిగా నిర్ణయించినది తానుగాని, శాసనసభ్యులుగాని కాదని, 16 వ సంవత్సరాల క్రితం జరిగిన శ్రీబాగ్ ఒడంబడికే నని చెప్పారు.

సంజీవరెడ్డిగారు తమ ఉపన్యాసంలో లూంగా లూ చెప్పారు.

"ఇటీవల గుంటూరు న్యాయవాదుల సంఘమువారు నాకొక పత్రాన్ని పెంపంగిన సందర్భమున శ్రీబాగ్ ఒడంబడికకు కాలదోషము పట్టినదని, హైకోర్టు రాజధానిగూడా గుంటూరులోకే వెళల్పబడెనని తెలియజేశారు. దేశభక్త కొండా వెంకటప్పయ్య పంతులుగారు చేసిన సంతకముతో ఆ పట్టణ పౌరప్రముఖుల గౌరవించక పోవడం శోచనీయం. న్యాయవాద బాంధవులు త్రోసిపుచ్చినప్పటికి రాయలసీమకు అభివృద్ధికి ప్రాజెక్టులు నిర్మించనందువలన యిచ్చు పోయిలా ఎంతోవరకు అమలు జరుగకలకో నాకే సమ్మతము కలుగలేదు. నారి మూడవకు సమాధానమిస్తూ, శాసనిక అభిప్రాయము వెల్లడించక న్యాయబుద్ధితో సమాలోచించమని కోరాను.

రాయలసీమకు రాజధాని కావాలని అన్ని పార్టీల శాసనసభ్యులు సమర్థించారు. ఏ పట్టణమైనాసరే. కాని రాయలసీమవారు కొందరు రాయలసీమకు రాజధాని కావాలన్నదాని ద్రోహులనియు, రాయలసీమకు కావలసినది ప్రాజెక్టులతో సమీయ మనియు దుష్ప్రచారం ప్రారంభించారు. కర్నూలివారల దుష్ప్రచారానికి మోసపోక, ఉదార స్వభావమగల కోస్తాజిల్లాల శాసనసభ్యులు, పార్టీలకతీతంగా వేలంవారు రాయలసీమ కాసనసభ్యులతో సహకరించి, కర్నూలును రాజధానిగా నిర్ణయించారు. అందుకు వారు అభినందనీయులు. రాయలసీమలో రాజధాని వెడితే, రాయలసీమకు అవసరమైన ప్రాజెక్టులు కావన్న ప్రచారమునకు అర్థములేదు. తండ్రీ కుమారులకు కొత్తగా పట్టిస్తే అన్నం పెట్టకూడదన్నవాదం పోలియున్నది. రాయలసీమ ఆంధ్రరాష్ట్రంలో భాగం, అన్ని సౌకర్యములు కలిగియుండేటట్లు చూడ్డం కర్తవ్యం. మేము తిన్న మెత్తుకొనుటలేదు. కమతులపై ప్రాజెక్టులు కావాలని గానీ. రాయలసీమలో రాజధాని ఉండడం మూలంగా, రాజకీయముగా అర్థికముగా కొన్నవసరములు. కావలసిన సౌకర్యములన్నీ సాధించగలము. రాయలసీమకు నూతన జీవకళ వస్తుంది. కాకపోతే కలిగే సౌకర్యములు చుట్టుపక్కగా దేశపడగలవు ధీనవసులు నిర్మించ బడతవి.

రాయలసీమకు ప్రాజెక్టుల అవసరాన్ని గుర్తించి, సిద్ధేశ్వరం, సంజీవరాయ ప్రాజెక్టులను వేగ కాలములో నిర్మించవలెనని, నేను అధ్యక్షుడు వహించిన సంజీవరాయ ప్రాజెక్టు సభ సభలో తీర్మానించారు.

ఆంధ్రరాష్ట్రం దేశపరిస్థితులన్నీ తీరిపోవని, కర్నూలివారు ప్రచారానికి మోసపోక కాంగ్రెసు ప్రభుత్వాన్ని బలపరచండని ప్రజలకు సంజీవరెడ్డిగారు విజ్ఞప్తి చేశారు

తదుపరి పబ్లిక్ పర్యవేక్షణ కార్యాలయం శ్రీ ఎన్. రంగారెడ్డిగారు ప్రసంగిస్తూ, రాజధాని నిర్ణయం విషయంలో, సంజీవరెడ్డిగారు బహిర్యతకరకు చేసిన కృషిని ప్రశంసిస్తూ, కోస్తాజిల్లాలవారు చూపిన ఔదార్యాన్ని ప్రశంసించారు ముద్రాసు ప్రభుత్వం ప్రజలకు ఎట్టి సహాయము చేయలేదని, రాజధాని ప్రభుత్వాన్ని విమర్శించడం పరిపాటి అయినది. యిది చాలా అన్యాయమని రెడ్డిగారన్నారు.

గండికోట ప్రాజెక్టు విషయం ప్రస్తావిస్తూ, కృష్ణాజలం చేరిన గండికోటప్రాజెక్టు విరుపక్షమౌనుకని, లూ ప్రాజెక్టు కాను అడ్డుపడినట్లు జరిగే ప్రచారం దుష్ప్రచారమని రంగారెడ్డిగారు ఖండించారు. ప్రస్తుతం అమలు జరుగుతున్న ప్రాజెక్టుల పూర్తి కావించడంటచేత, కాలమని కారణము ఎక్కువ ఖర్చుచేయడం చేత, నూతన ప్రాజెక్టుల నిర్మాణానికి ప్రభుత్వం పూనుకోలేదని రంగారెడ్డిగారన్నారు.

భక్తిరాచార్య కమిటీ శిఫారసులు రాయలసీమకు విరుద్ధమైనవి ఉపకరించవని నూనూ రంగారెడ్డిగారు అన్నారు.

ముద్రాసుప్రభుత్వం తలపెట్టిన పిరోట్లు పథకమునకు జిల్లాకు 25 లక్షల రూ॥ చొ॥ ప్రజలు విస్పంగోరుచుగా లుబ్బాలని విజ్ఞప్తిచేశారు.

కాశాడుచూపాలో శ్రీంధ్ర విధించబడిన పెనాల్టీల విషయంలో అతిశయోక్తి కలదని అయినా లూ సంగతి రేపెమ్యూనాభాషుంత్రి తెలియపరుస్తారని చెప్పారు. ప్రజల కాలాన్ని ప్రభుత్వాన్ని బలపరచాలని విజ్ఞప్తిచేశారు.

రాజధానివిషయంలో దివంగతులైన బ్రహ్మరిని అధ్యక్షులు గాడిచర్ల హరిసర్వోత్తమరావుగారు విమర్శించారు.

వి. రామారెడ్డిగారు ప్రసంగిస్తూ రాయలసీమకు ప్రత్యేక విశ్వవిద్యాలయం ఏర్పాటు చేయాలని కోరారు.

తూర్పు జర్మనీ కమ్యూనిస్టు పార్టీ నాయకుల పశ్చాత్తాపం

కార్మికులకు అపచారం చేసినట్లు అంగీకారం

బెర్లిన్, జూన్ 23: తూర్పు జర్మనీ కమ్యూనిస్టుపార్టీ నాయకులు తాము ఇతఃపూర్వం కార్మికులపట్ల అపకారాన్ని చేసినట్లు అంగీకరిస్తూ తమ ఒక ప్రకటన చేశారు.

ఇక తూర్పు జర్మనీ కమ్యూనిస్టుపార్టీ కేంద్ర కమిటీవారు తాము ఇచ్చినదు పిడుగులకలవని, పార్టీకర్తవ్యం కార్మికులకు అర్థం కాలేదంటే, అది పార్టీకేనని, కార్మికుల తప్పుకాదని ఈ ప్రకటనలో వ్యక్తం చేశారు.

ఈ పార్టీ అనుసరించిన విధానం కంటున్న నూతన విధానాలలో ప్రజల జీవన స్థితిగతులను ఉద్ధరించడం, ప్రభుత్వంపైన కార్మికులకు నమ్మకాన్ని కోరుకోవడం ముఖ్యమైన అంశాలు అయితున్నట్లు గూడా ఈ ప్రకటనలో వుంది. పోలీసు ఇంకా సైన్యాన్ని ఇతర అంశాలను ఈ కార్యక్రమంలో చేర్చవలసినదుగా ప్రజలలో సంప్రతించి చేయగలమని గూడా ఈ కేంద్ర కమిటీవారు ఇందులో ఒక హామీని గూడా ఉట్టంకించారు. దేశంలో అశాంతిని సమర్థవంతం చేయడానికి ఎక్కువ వేతనాలు, ఎక్కువ స్వాతంత్ర్యం, ఎక్కువ అవకాశాలు కల్పించగలమని వీరు అంటున్నారు.

పశ్చిమ రాష్ట్రాల దొంగలోకం సోవియట్ పైన్యాల వేట

ఒక మాసాల తమ ప్రకటనలు ఇట్లా జరుగుతూ వుండగా, ఇంకోమాట తమ కార్మికుల తిరుగుబాటు కారణమైనట్లు కమ్యూనిస్టులు చేర్కొంటున్న దర్పిను రాజ్యాల కొంగల" కోసంగా తూర్పు జర్మనీ అంతటా అన్ని ఫ్యాక్టరీలలోను, గ్రామాలలో సంరక్షణ పైదళములు, పోలీసులు పారీసులు ఒకటే గాలింపు గా తిరుగుతున్నారు. తూర్పు జర్మనీలో తమ అల్లరులకు రెచ్చగొట్టడానికి అమెరికన్ కోకలో పుట్టిన దళాలనుండి ఎంతో మంది విద్రోహులు పారాషూట్లు సహాయంతో తూర్పు జర్మనీలో దింపబడినట్లు పోలీసు యత్నిరక్షణ అధికారులో ఉన్న బెర్లిన్ రేడియో ప్రకటించింది. తమ విద్రోహులలో పోలీసు అధికారులు కొందరు ఒక విద్రోహి తాను, ఇంకా పట్టుబడ పెనంట్లలో సహా అమెరికావారి ఒక విమానంలో తూర్పు జర్మనీకి వచ్చి పట్టుబడినా తూర్పుజర్మనీకి ఇట్టి విధిగా పెనంట్లు ఎంతో మంది పోలీసులు అరెస్టు చేసినట్లు తూర్పు జర్మన్ కమ్యూనిస్టు పార్టీ కేంద్ర కమిటీ ఒక ప్రకటన చేసింది. ఇప్పటికు తూర్పు జర్మనీ అంతటా పరిస్థితులు శాంతిగా కాకపోయినా శాంతంగా వున్నట్లు, తూ తూ అనని జరుగుతూ వున్నట్లు గూడా తమ ప్రకటన తెలియజేస్తోంది.

సోవియట్ సైన్యాల కాపలా తొలగింపు

తమ ప్రకటనలు ఇట్లా వుండగా, తూర్పుజర్మనీనుండి వచ్చిన కొందరి కథలు తూర్పుబెర్లిన్‌లోను ఇంకా తూర్పుజర్మనీలోని ఇతర పెద్దనగరాల్లోను సోవియట్ సైన్యాల టాంకులతో, తుపాకులతో, ఇంకా కాపలాలు కాస్తున్నట్లు చేర్కొంటున్నాయి. ఆహార పరిస్థితులు పూర్తిగా అస్తవ్యస్తం అయిపోయినాయని తెలుస్తోంది, రొట్టెకోసం ప్రజలు క్యూలలో నిలబడి కాపాలపడుతున్నారని గూడా కొందరికథలు చెబుతున్నారు. బెర్లిన్‌కు చేరుతున్న ఇతర కొన్నిలను బట్టి తూర్పుజర్మనీలో పశ్చిమ సంఘర్షణలు అని తెలపబోయినా, పరిస్థితి చాలా ఉద్రేకభరితంగా వున్నట్లు తెలుస్తున్నది. కార్మికులు, కర్షకులు పనిలోకి పోతున్నారుగాని, కొందరు లాకులతో పోతున్నారు.

ప్రోగ్రెసివ్ యూనియన్ పాలకాలు

ముద్రాసు, జూన్ 23: సంఘంలోని, నాయకులలోని కలహాలు కారణమే విద్యార్థుల్లో గూడా వ్యతిరేకతలు ఉంటుండనీ, కలిసి చేయనికి పరిస్థితులు వారి అనే దాకా అర్థాటు అత్యుగ్రవాదులు మొదలయ్యారుగారు నిన్న సాయంత్రం ప్రోగ్రెసివ్ యూనియన్ హైస్కూల్లలో కొత్తవిధానాలు ప్రారంభిస్తూ చెప్పారు. సంఘ కార్యదర్శి ఎస్. జి. రంగ కాకుమానుగారు స్వాగతమిస్తూ ఇతనాలకు సు 85 లేలు ఖర్చయినదని చెప్పారు. కాని లత్కగ స్వామిగారు నిర్వాహకులను అభినందించారు. కాని లత్కగారిపల్ల ముప్పు వస్తుందన్నారు. వీ రామస్వామిపెట్టి గారు అభినందనలు తెలిపారు.

సంపాదకునకు లేఖలు

చేనేతవారికి గంజికేంద్రాలు

అయ్యా, యానమరం చేనేత సహకారసంఘంలో సూదుమంది పస్యులున్నారు. ఒక పూటకైనా తిని తిండి లేక వీరు చాలా బాధపడుతున్నారు. కొంతమంది వృత్తులకొరకు ఇతర గ్రామాలకువెళ్లి అక్కడాపనులు దొరకక మరల స్వగ్రామానికి తిరిగి వస్తున్నారు. కేంద్ర సహకార వ్యాపారసంఘవారు సంఘాలకు అప్పులుఇవ్వనందున వీరిసంఘాలనుండి చాలా బాధాజనకంగా వున్నది. నిరుపేదలైన ఈచేనేత పారిశ్రామికులనిమిత్తం వెంటనే గంజి కేంద్రాలు పెట్టించిన పరిస్థితి కొంత వరకు బాగుపడవచ్చునని ఆశిస్తున్నాను. ప్రభుత్వం త్వరలో మా వూళ్ళో గంజికేంద్రాలు నెలకొల్పి వీరి చేనేత పారిశ్రామికులకు సహాయపడవలెనని విజ్ఞప్తిచేస్తున్నాను. ఇట్లు,

వి. గంగిశెట్టి,
యానమరం చేనేత సహకార క్రయ విక్రయ సంఘం అధ్యక్షుడు.

* * *

పలకల పరిశ్రమకు పట్టం కట్టించరాదు

అయ్యా, ప్రతుకుబెరుపు కొరకు గృహపరిశ్రమగా అయిన పలకల పరిశ్రమకు పెద్ద పరిశ్రమలపట్టం కట్టింపజేయడం, నిర్బంధాల ప్రయోగించడం వ్యాపారమాంద్యం దోర్పడినయీ రోజుల్లో ముఖ్యంగా, పాలాయిబ్బందులను కలుగజేస్తున్నది. ఈ పరిశ్రమలోనివారు కరకర పనియంతో గడులమంచి వాటిని తోలిపుకుపచ్చి యింటిదగ్గర ఎవరి కాటా కాటా కంపుకుంటారు. ఇళ్లమందు కడిగిన అట్టం కట్టుకతో కంకిరిక్రమతో పనులు చేస్తూవుంటారు. ఇందులో పాలికి చేసేవారు వుండరు. ఇలాంటివేలు కంపలకొట్టి వున్నారు. కనుక వీరికి ప్రభుత్వపట్టం కట్టించ వేయాలి.

మాచాపురం,
బారబాటి వెంకట కృష్ణమూర్తి

* * *

రాజధానిపై ప్రజాభిప్రాయం స్వీకరించాలి

అయ్యా, రాయలసీమ ఖంగా జిల్లాలో రాజధానిగా కర్నూలు నిర్ణయం చేశారు. ప్రజాభిప్రాయాన్ని వీరు స్వీకరించలేదు. ఆంధ్రోద్యమంలో కృషి చేసిన ఆంధ్ర మహాసభ ప్రతి ఎన్నికలలోను కనీ అభ్యర్థులం పిలిచి ఎన్నికయ్యారు. అది జరగకపోవడం ఆంధ్ర మహాసభ గానిం చు మన్న శ్రీ బాగ్ ఒడంబడిక ప్రకారం కాలేదు. తిరిగి ఎన్నికలు జరిపించి కాంగ్రెసు కాకుండా రాజధానుల నిర్ణయం చేయాలి. అంతవరకు రాజధానికి సీమ ప్రజా ఖండనం వ్యక్తం చేయరాదు. అన్ని పార్టీలవారు ఎన్నికలుంటే అక్కడికి పెట్టుకోవాలి.

అరిపిరాల వెంకటరామకుంటరావు.

* * *

రాష్ట్రేతరాంధ్రులు లెక్కువమంది బెజవాడనే జరపరుస్తారు

అయ్యా, ఖర్గపురం ఆంధ్రులందరు కర్నూలు నిర్ణయమును జరపరుచుట కర్నూలు వ్యక్తులు జరపరుచుట సమంజసమైన కర్నూలును జరపరుచుతీర్మానాలు. రాష్ట్రేతర ఆంధ్రులు అందరూ సీమగా అందుకొంటులో వున్నది బెజవాడప్రాంతమే. వీరిలో ఎక్కువమంది రాష్ట్రేతర ఆంధ్రులు జరపరుస్తారు.

వెంకటసత్యనారాయణ,
కార్యదర్శి, తెలుగు ఖర్గపురం. విద్యార్థిసంఘం.

* * *

వాకాడువద్ద స్వర్ణముఖిపై వంతెన

అయ్యా, నూడూరు తాలూకాలో వాకాడు గ్రామమువద్ద స్వర్ణముఖిపై వంతెన నిర్మించాలని చాలకాలము నుండి నూడూరు తాలూకా కాపులు కోరుచున్నారు. కాని, అంతవరకు వారి కోరిక నెరవేరలేదు. నూడూరు నుండి దుగరాజపట్నంలోపు రోడ్డులో వాకాడు గ్రామమువద్ద ప్రక్కన స్వర్ణముఖి ప్రవాహము రోడ్డుకు అడ్డముగ పోవుచుండును. దీనిని కాటువేసి పనిక, మరుగు కాలము ఫల్గుణములు యిసుకలో పోవలెను. వరదల కాలములో బండ్లు ఆనవే కాటలేవు. వరదలంలేని కాలములోగూడా యెద్దులు బండ్లు, జీపులు కాటగలవే గాని, కారులు, బస్సులు ఇసుకలో పోలేవు. నూడూరునుండి దుగరాజపట్నంవరకు రోడ్డు వుండియు, వాకాడువద్ద స్వర్ణముఖిపై వంతెన లేకపోవుట, సమయంలోడ్డు ప్రయోగపడుటలేదు. స్వర్ణముఖిపై వంతెన నిర్మింపబడినచో రాకపోకలకు చాల అనుకూలముగనుండును. ఎల్లసీరి ఫీర్కా ప్రజలకు రెండోసారి అభిదాయకము. నూడూరునుండి దుగరాజపట్నంవరకు బస్సుల వసతుటకు అవకాశము వుండును. ప్రయాణీకులకు సౌకర్యముగనుండును. వంతెన నిర్మింపబడినచో ఎల్లసీరి ఫీర్కా ప్రదేశము కోట, ఎల్లసీరి ఫీర్కాలు మధ్యలో వున్నది. వంతెన నిర్మింపబడినచో కోట, ఎల్లసీరి ఫీర్కాల ప్రజలకు రెండోసారి సహాయకారియగును. కావున, ప్రభుత్వము శ్రద్ధ వహించి, వెంటనే వాకాడువద్ద స్వర్ణముఖిపై వంతెన నిర్మించి, నూడూరు తాలూకా ప్రజలకు తోడ్పడ తలచెనని కోరుచున్నాను

వల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి, కోట

అఖిలాంధ్ర సాహిత్య పరిషత్తు

కవిసామ్రాట్ విశ్వనాథ సత్యనారాయణగారి విజ్ఞప్తి

విజయవాడ, జూన్ 23. ఏలూరులో త్వరలో జరుగనున్న అఖిలాంధ్రసాహిత్య మహాసభలలో తెలుగు రచయితలు, కవులు, పరిశోధకులు పాల్గొనవలసిన అవసరం వివరించుతూ కవి సామ్రాట్ విశ్వనాథ సత్యనారాయణగారిలా ప్రకటిస్తున్నారు.

"ప్రతి భాషకొక పరిషత్తు. ప్రతి జాతికొక పరిషత్తు. ఈ పరిషత్తు దేనికి? సాహిత్యానికి, తెలుగు సాహిత్యానికి! 'సహితస్యభావః సాహిత్యం' అంటారు. ఈ విశ్వశ్రేయస్కరమైన పదార్థాన్ని నిలవ చేయడానికి చెయ్యి ముఖాలుగా అందిందడానికి అవసరము పరిషత్తు. అదనపు సన్నయ ఒక మహా పరిషత్తు. తిక్కన, ఎఱ్ఱన, పెద్దన శ్రీనాథేత్యాదులు అంతంతే పరిషత్తులు. గంటం మారికలం వచ్చింది. వ్యక్తులు చేయలేని పని సంస్థలు చేయాలి. అందుకే పరిషత్తు.

"1948 లో దేశానికంతకూ అఖిల భారత పరిషత్తు స్థాపనకు ప్రభుత్వం అవసరం గుర్తించినది. 1928లో బరోడ కవి జాతీ శ. హెచ్. కశ్యప్ తన అవసరాన్ని గుర్తించి ప్రతిపాదన చేసారు. 1948లో ప్రభుత్వాంగీకారం, 1951 మార్చిలో న్యూఢిల్లీలో సభలూ జరిగినవి. 14 ప్రముఖ భాషలకూ, 48గురు అభ్యర్థులు. ఆ నిమ్నట ఇంతవరకూ ఏ అలజడీలేదు. ఈ భారత పరిషత్తు ప్రణాళిక ఒక్కరిపోత్సాహమే కాదు. ఈ పరిషత్ స్థాపనా కృషికులు ముఖ్యులు జాతిలో లేరు. ముఖ్యమైన జాతీయస్, జాతీ కాలిదాస్ జాగ్ విశ్వేశ్వరరావు ప్రభృతులు అందులో ఉండనే లేదు. ఈ పరిషత్ ప్రణాళిక కదలిక జీవనమూ ఉండినట్లగపడదు. అసలు నిర్వహణ ప్రణాళికా ప్రాతిపదికలే లోప భూయిష్ఠాలు. అలోప పరిహరణకే పూనుకోవాలి ప్రభుత్వం!

జనజాతికి భారతభాషలు 14 గింటికీ కార్యకలాపం నిర్వయ పరిషత్సూత్రాలు లేవే? ఈ అఖిలభారత పరిషత్తు వివిధ శాఖోప శాఖలకు పరిషత్తులు సమాకరించి, వాటి ప్రాతినిధ్యంగా వ్యవహరించడము సమంజసం! కాకపోతే కేంద్ర పరిషత్తు కలవ చేసానికి ప్రయోజనం మాన్యం, ఈ ప్రయోజనం మన మర్థించినది.

"ఐతే ఈ అదను పురస్కరించుకొని, దక్షిణాత్య తెలుగు, కన్నడం, తమిళం, మళయాలం అన్ని భాషలకు కలిసి, సెప్టెంబర్ లోగా అన్నిటి ప్రాతినిధ్యంతో ఒక సభ సమావేశం కాగలదు. ఇది దక్షిణ భారత సాహిత్య మహాసభ—దక్షిణ భారత సాహిత్య మహాపరిషత్తుకు పునాది వేయడానికి ఐతే దీనికి ఒక ఆటంకం ఉన్నది. ఆ ఆటంకం మన ఆంధ్రలో కేంద్రపరిషత్తు ఒకటి లేకపోవడం వారి మహాసభలో అధికారయుత ప్రాతినిధ్యానికి.

"ఇక మనమూ, మన పరిషత్తులూ లాయలసీమ కొకటి, తెలంగాణా కొకటి, విశాఖ కొకటి, ఒక కాకినాలో ఇన్ని పీఠికలు, ఇన్ని పరిషత్తులు, వీటి అన్నిటి దృష్టిని క్రోడీకరించుకొనిపోవడమనకు స్థానమెక్కడ? తెలుగువాటి కంతకూ ఏ సభ ప్రాతినిధ్యం వహించగలదు? ఏ వ్యక్తి ప్రాతినిధ్యం వహించగలదు? వీటి ఏకీకరణమే అఖిలాంధ్ర సాహిత్య పరిషత్తు— విశాలాంధ్ర సాహిత్య పరిషత్తు. మొన్నటి అలంపురం సాహిత్యసభలు! అందులో ఆంధ్రకంతకూ అయిన పరిషత్తు ఆశ ఈ మధ్య పొడసూపింది. ఈ విషయానికి, శ్రీ పోనుగోటి శంకరశర్మగారూ, డి. వి. సుబ్బారావుశ్రీగారు వ్యాసాలలో విన్నవించారు. ఐతే నిరాశ మిగిలింది. అఖిలాంధ్ర సాహిత్యపరిషత్తు స్థాపించబడకపోగా అభ్యుదయ కళా కర్తల సంఘ నిర్మితిమాత్రం యీ మహాసభ వినియోగించబడినది. ఈ తెలుగువ, ఒక మహాసభ కాగల అవకాశముపోయింది. చేతులార జారవిడుచు బడినది. కాని కృషికర్తలు ఏమాత్రమూ వెనుకంజ వెయ లేదు.

మనమ ఆంధ్రభాషాపరిషత్తు లోపాన్ని పూరించుటకుపూనుకొన్నారు భారతక్షేత్రమునకైనా, 14 ప్రాంతాలలోనూ ఆంధ్రభాషా ప్రాముఖ్యం అంతర్జాతీయ ప్రఖ్యాతమైనది. అయితే ముక్కోటి ఆంధ్రులకు ముక్కోటి అభిప్రాయాలు, ఈ అభిప్రాయాలాధారంతో, ఒక నేదికమీద హర్షోన్నత పాధ్యపడును. పాధ్యపడదు! కాని పాధ్యపడవలెను. అందరి ఏకీకరణదృష్ట్యా ఒక మహాసభ కావలెను. ఒక మహాసభా పేళనువాలి. ప్రతి జిల్లా రచయితలు మూడు మంది, మహారచయితలు, కవులు, కథకులూ, పత్రికా కారులు, కవి గ్రంథకర్తలంతా హాజరుకావలెను. ఈ సమావేశం, పరిషత్ స్థాపన అన్ని విజయదిశలలోగా జరుపుటకును ఏలూరులో అహ్వానసంఘం కృషి చేస్తున్నది. దీని గురించి పలువురు తమధ్య వ్యాసాలు ప్రకటనలు చేశారు. ప్రజాసీకంలో సాహిత్యప్రియులు, సాహిత్యాభిమానులు, ఉత్సాహవంతులు అంతకలిసి పరిషత్స్వరూపాన్ని స్థాపనచేసి భవిష్యత్తును నిర్ణయించాలి. యేవిధిని యాపనంతము కావాలో చర్చించుకోవాలి ఇకముందు పరిషత్ ప్రణాళిక లేమిటో కార్యక్రమాలేమిటో, ప్రజలముందు నివేదించాలి. రాబోయే ఆంధ్రరాష్ట్ర మహోదయంలో, ఈ పరిషత్తు తోలి ఉషోదయమవుతుంది. మనజాతి కొరకు

కాంగ్రెసుండివెన్నెలకంటి రాఘవయ్యగారి నిష్క్రమణ

నెల్లూరుజిల్లా కాంగ్రెస్ కార్యదర్శి పదవికి, ప్రదేశకాంగ్రెసు సభ్యత్వానికి రాజీనామా

నెల్లూరు, జూన్ 23: నెల్లూరుజిల్లా కాంగ్రెసు సంఘ ప్రధానకార్యదర్శి శ్రీ వెన్నెలకంటి రాఘవయ్యగారు కార్యదర్శి పదవికి, ప్రదేశ కాంగ్రెసు సభ్యత్వానికి రాజీనామా ఇచ్చారు.

కాంగ్రెసు సంస్థలో లోపాలు చక్కబడి, పునరుజ్జీవం పొందగలదనే ఆశలన్నీ అడియాసలైనందున, దీని కనుకూలంగా కాంగ్రెసుప్రభుత్వంపై ప్రజల నిరసన పెరుగుతున్నందున, కాంగ్రెసులో యిటువంటిమార్గము ఉండుటకు మనస్కరించలేదని, పైగా కాంగ్రెసు పరిపాలనపైనా పార్టీపైనా ధనికుల ప్రాబల్యం ఎక్కువవుతూ, స్వార్థరహితులు ఉత్సాహవంతులు అయిన తమబోటి కార్యకర్తల కృషి సమ్మతమయిపోతున్నదని, దీనికి పార్టీపై ప్రాబల్యం చేజిక్కించుకొన్న ధనికులే కారకులని, వెన్నెలకంటి రాఘవయ్యగారు తమ రాజీనామా కారణాలను వివరిస్తూ చెప్పారు.

కాంగ్రెసులో అన్ని స్థాయిలలోనూ, పల్లె ప్రదేశం చిడి. కాంగ్రెసులో ఉంటూ నిజాన్ని ప్రజలముందు బయట పెట్టలేము." అని రాఘవయ్యగారన్నారు.

కర్నూలులో రాజధాని నిర్ణయానికి తమ రాజీనామాకు ఏమి సంబంధం లేదని, ఆంధ్రరాజధానిని కర్నూలులో పెట్టడమే తమకు సమ్మతమని రాఘవయ్యగారు స్పష్టీకరించారు.

లక్ష్మీపురంలో పశువుల సంత

ఈనెల 17 వ తేదీన ప్రారంభోత్సవం

వల్లపల్లి, జూన్ 19: దివిసీమలో కౌలు రైతులు తిదితులు తమకు కావలసిన పశువుల క్రయ విక్రయములు జరుపుకొనుటకు కృష్ణాజిల్లాబోర్డువారు దివిసీమలో లక్ష్మీపురంలో ప్రతిబుధవారం పశువులసంతజరిగే యేర్పాటు చేశారు. ఈసంతకు ఈనెల 17 వ తేదీన ప్రారంభోత్సవం పరిగింది. ఈసందర్భంలో ఆరోజు సాయంకాలం బాలురు గంటలకు పథ జరిగింది.

అంతకు పూర్వం కృష్ణాజిల్లా కలెక్టరు జి. రామిరెడ్డి, కృష్ణాజిల్లాబోర్డు అధ్యక్షుడు కాశాని వెంకటరత్నం, ఉపాధ్యక్షుడు గొర్రెపాటి వెంకటసుబ్బయ్యగారలకు గ్రామస్థులు మేళతాళాలతో ఎదురేగి స్వాగతమిచ్చి సంతమేర్పాటుచే సున్న ప్రాంతానికి తీసుకువెళ్లారు.

పథకు కాశాని వెంకటరత్నంగారు అధ్యక్షతవహించారు. గొర్రెపాటి వెంకటసుబ్బయ్యగారు జాతీయ పతాకావిష్కరణోత్సవం చేశారు. పథను ప్రారంభించుతూ జిల్లాకలెక్టరు రామిరెడ్డిగారు పశుసంపద వృద్ధి చేసుకొనవలసిన అవసరం వివరించారు. ఇటువంటి సంతల అవసరం వివరించి రైతులు స్వయం కృషి బలపరచుకొనవలెనన్నారు. ప్రతి పని కి ప్రభుత్వం మీద ఆధారపడడం మంచిది కాదనీ, గ్రామాలు స్వయంపోషకం కావడానికి కృషిచేయవలెనని కలెక్టరుద్బోధించారు.

పశువుల సంతలవల్ల కలిగే ప్రయోజనాలను కాశాని వెంకటరత్నంగారు తమ అధ్యక్షోపన్యాసంలో వివరించి కొందరు డబ్బు సంపాదించే దృష్టిలో తమ పిల్లలకు పాలు పెరుగూ ఇవ్వకుండా అమ్ముకొనే పద్ధతిని వెంకటరత్నంగారు విమర్శించారు. పిల్లలను దక్కగా పోషించే విషయం గురించి రైతులు ఎక్కువ శ్రద్ధ వహించడం చాలా అవసరమన్నారు.

జిల్లా కాంగ్రెసు అధ్యక్షుడు పూర్ణ మల్లికార్జునుడుగారు ప్రసంగిస్తూ ప్రపంచ జనాభాలో అరవయంతు మన దేశంలో వున్నారన్నారు. వీరిలో ఎక్కువమంది రైతులని వివరించారు. ప్రపంచ పశుసంపదలో మనదేశం 4 వ వంతున్నదన్నారు.

గొర్రెపాటి వెంకటసుబ్బయ్యగారు ప్రసంగిస్తూ ప్రతి కాలూ కాలో ఒక పశువులసంత నిర్వాటు చేయవలెనన్నారు. రైతాంగం సమస్యే దృష్టి ఆకర్షించకపోవచన్నారు. పశువులు బాగుంటేనే రైతులస్థితి బాగుంటుందన్నారు. దొ సెలాశీ దళిరధరామయ్యగారి కృతజ్ఞతాభివందనములతో సభ ముగిసినది.

శ్రీలను పారస్వతనిర్ణయ స్వరూపాలను సాహిత్య సామ్యమూర్తులను నిర్ణయించి ప్రజలయందు స్థాపించగలదు. ఈ శుభ వేళలో ప్రాంతీయ దురభిమానులను పంకుచిత రాజకీయ సుతిసంధిని దుర్విషయాలకు అతీతులై, నీతులై పరిషత్ప్రణాళికకు అభివృద్ధికి అన్ని విధాలా దోహదం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాను."

ఏలూరులో హరిజన విద్యార్థి వసతిగృహాల మూసివేత

150 మంది విద్యార్థులకు నిరాశ్రయం

ఏలూరు, జూన్ 22: ఏలూరులో ప్రస్తుతం వివిధ విద్యాసంస్థలలో చదువుతున్న హరిజనవిద్యార్థి వసతిగృహాలు ఆరూ, ఈ ఉదయం ఆకస్మాత్తుగా మూసివేయబడినాయి. దీనివలన 150 మంది విద్యార్థులు, 90 మంది విద్యార్థినులూ నిరాశ్రయులు కావడం తటస్థించింది. ఈపట్టణంలో హరిజన వసతి సంఘంవారు హరిజన బాలికలకటీ, బాలుర కొకటిన్నీ, శ్రీ పక్కాచిన వెంకయ్యగారు బాలురకు వసతిన్నీ, బాలికలకు వసతిన్నీ విద్యార్థి వసతిగృహాలు నడుపుచున్నారు. ఇవికాక మరొక హరిజనవిద్యార్థి వసతిగృహము, ఒక వెనుకబడిన జాతుల జాబితాకు విద్యార్థి వసతిగృహము నిర్వయింప బడుతున్నాయి. వీటన్నింటిలోనూ సుమారు 160 మంది బాలురూ, 90 మంది బాలికలూ భోజనమూ వసతిపొందుతున్నారు. వీరందరికీ ప్రభుత్వంవారు గ్రాంటు లిస్తున్నారు.

గతరాత్రి అకస్మాత్తుగా జిల్లాకలెక్టరుగారు వసతిగృహాలయజమానులందరికీ 1953-54 సంవత్సరానికి వసతిగృహాలకిస్తున్న మంజూరు నిరాకరించి యివ్వబడినవని, ప్రభుత్వమే స్వయంగా పట్టణంలో బాలురకువకటీ, బాలికలకు వకటీ వసతిగృహాలు నడుపుతుందనీ తెలియజేశారు. అందువల్ల వసతి గృహాలు నారంభించారు, ఈ ఉదయంనుండీ వసతిగృహాలు మూసివేసి, విద్యార్థులందరినీ వారివారి వారిని చూచుకోమన్నారు.

వసతిగృహాలయజమాన్యంవారిదే వరకే ఈ సంవత్సరంలా పోయే భారీలకు దరిభాస్తులు పంపడం దరిభాస్తులు చేరినతర్వాత ఆయా వసతి గృహాలకు ప్రభుత్వంవారు నియమించిన సెలెక్షన్ కమిటీలు సమావేశమై ప్రవేశమివ్వదలచిన విద్యార్థులను నిర్ణయించి వారినందరిని వచ్చి చేరవలసిందని వ్రాయడం జరిగింది. ఆ ప్రకారం జిల్లాలో అన్ని ప్రాంతాలనుండి కొత్తగా చేరవారువస్తూనే ఉన్నారు. తత్లోగా ఈ విధంగా ప్రభుత్వం తీసికొన్న ఆకస్మాద్వర్యవలన ఉన్నవారికీ వచ్చేవారికీ అత్యధికమైన యిబ్బంది కలిగింది. గత సంవత్సరం యిక్కడి కాలేజీలోనూ, హైస్కూళ్ళలోనూ చదివి, ఉత్తీర్ణులై ఈ సంవత్సరంకూడా వసతిగృహం నడుపాయం మీద ఆధారపడి చదవలసినవిద్యార్థులు ఏమి చేయవానికో తోచని సందిగ్ధావస్థలోపడ్డారు.

వేసవిశెలవలు 3 నెలలు వ్యవధిలోనూ, ప్రభుత్వం తుదర్య తీసికొని స్కూళ్లు తెరచేసరికి కాము ఏర్పాటు చేయుదలచుకొన్న వసతి గృహాలు ఏర్పాటుచేసి విద్యార్థులకు వసతి కల్పించి ఉంటే ఈ యిబ్బంది ఉండ్కు పోయేదనీ, స్కూళ్లు తెరచే ఈ క్లిష్టసమయంలో కొత్త ఏర్పాటు లేకుండా పాతఏర్పాటు భగ్నం చేయడం అజాలోచితకార్యమనీ, పలువురు అంటున్నారు. (స్వ. వి.)

కర్నూలులో గృహవసతి

మద్రాసు అధికారుల పరిశీలన సమాప్తి

కర్నూలు, జూన్ 23: మద్రాసు ప్రభుత్వ సెక్రటేరియట్ కార్యదర్శి శ్రీ కె. ఎం. లోబో ప్రభు, డిప్యూటీ ఇంజనీరు కె. ఎం. ప్రెడరిక్ గారలు మూడురోజులపాటు కర్నూలు, నంద్యాల, బంగనపల్లిపట్టణాలలో ఆంధ్రరాజధానికి అవసరమైన వసతి లేమిఉన్నదీ పరిశీలించినమీదట, యీ సాయంకాలం కర్నూలునుంచి మద్రాసుకు బయలుదేరి వెళ్లారు.

ఆయా ప్రభుత్వకార్యాలయాలకు సెక్రటేరియట్, ఎసెంబ్లీ, పబ్లిక్ సర్వీస్ కమిషన్ అంధ్రపత్రికలో తెలుపబడిన విధంగానే—భవనాలను నిరవధికంగా నిర్ణయించినట్లు తెలిసినది.

ప్రస్తుతం కర్నూలులో యేర్పాటుచేయదలచిన రాజధానిగా బట్టి, భవనాలపై ప్రభుత్వం డబ్బు వ్యయపరుస్తుందని ప్రజలు ఆశపడుతున్నారు. ప్రస్తుతానికి ప్రభుత్వకార్యాలయాలకున్నూ, ఉద్యోగస్తులకు—అవసరమైన రాజధాని మరొకచోటికి తరలింపబడినపుడు—ప్రజలకు వినియోగపడేలాగా, ప్రజలే భవనాలు నిర్మించాలని, ఆ భవనాల నిర్మాణానికి ప్రభుత్వం ద్రవ్యసహాయం చేస్తుందనిలోబో ప్రభు అభిప్రాయపడినట్లు తెలిసింది.

పారిశ్రామిక గృహనిర్మాణానికిగాను భారతప్రభుత్వం మంజూరు చేసిన 20 లక్షల రూ. లను సమకూర్చి పద్ధతిన కర్నూలుపట్టణంలో సుమారు 50 ఎకరాల విస్తీర్ణంలో భవనాల నిర్మాణానికి దరఖాస్తులేర్పాటు నిమిత్తం టేటాయించాలని, మరో 10 లక్షల రూ. లు జీర్ణస్థితిలోఉన్న ఇళ్ళ మరమ్మతులకు, కొత్తఇళ్ళ నిర్మాణానికి అయ్యే ఖర్చులో సగం ఋణంగా యిచ్చేందుకు టేటాయించవచ్చునని శ్రీ లోబో ప్రభు సూచించినట్లు తెలుస్తున్నది.

పట్టణంలో నీటి సరఫరా, రోడ్ల నిర్మాణం, విద్యుత్ సప్లయి, బ్యాధులకు 14 లక్షల రూ. లు వ్యయంతో ప్రస్తుతం తయారైఉన్న పథకములను వెంటనే అమలు జరపాలనీ శ్రీ లోబో ప్రభు శిఫార్సు చేశారట. పట్టణంలో అండర్ (గ్రౌండు, డ్రైనేజ నిర్మించి దద్వారా పుర జరపాలనికూడా శ్రీ ప్రభు సూచించారు.

మంత్రులు, డిపార్టుమెంటు కార్యదర్శులు, పోలీసు ఇన్స్పెక్టరు జనరలు చీఫ్ ఇంజనీరు (పి. డబ్ల్యు. డి.) ప్రభృతులతో-పరాయి ఊళ్ళకు కాంపు వడిలో ఎంత సిబ్బందికావాలో అంత సిబ్బందితో మాత్రమే కర్నూలు రాజధానిగా ఆంధ్రప్రభుత్వం వ్యవహారం ప్రారంభించవచ్చునని జిల్లా అధికారులను (నిన్నటి పత్రికలో వివరించిన ప్రకారం) జిల్లాలోని యితరచోట్లకు తిరలించి, వారివారి యిళ్ళలో వీరందరికీ వసతి కల్పించవచ్చునని శ్రీ లోబో ప్రభు సూచించారట. కొద్ది కార్యాలయాలు ఇక్కడికిరాగా, యితర కార్యాలయాలు పెద్ద మిగిలిపోయే కార్యాలయాలు నెమ్మదిమీద వసతిమాచుకొని యిక్కడికి తిరలిస్తారట.

స్థానిక ఆంధ్రరాజధాని కమిటీవారు ప్రజలు తమంతకాము ప్రభుత్వ కార్యాలయాలకుగాను యిస్తామన్న 40 ఇళ్ళ జాబితాను లోబో ప్రభుకు యిచ్చారు. (స్వ. వి.)

భూదాన ఉద్యమం

హైదరాబాద్, జూన్ 22: భూదాన యజ్ఞ ఉద్యమానికి తమ సుద్దిత్తు ఇస్తూనూ, అందులో శక్తివంచన లేకుండా పాల్గొనవలసిందిగా ప్రజలకు విజ్ఞప్తి చేస్తూనూ హైదరాబాద్ ముని సిపల్ కార్పొరేషన్ వారు ఇవాళ ఒక తీర్మానం చేశారు. స్వ. వి.

కర్నూలులో తాత్కాలిక రాజధానికి సౌకర్యాలు

మంత్రులతో రాజాజీ చర్చ:

మద్రాసు, జూన్ 23: మద్రాసు ముఖ్యమంత్రి పట్రవత్తి రాజగోపాలాచారి గారు ఇవాళ ముఖ్యాన్నం మద్రాసు ప్రభుత్వం అవసరాలు చెయ్యడానికిగాల్చి, తాత్కాలిక ఆంధ్ర రాజధానిలోని సౌకర్యాలను గూర్చి కోటలోని తమ మందిరంలో ఒక గంటపైగా ఆంధ్ర మంత్రులతో సమాలోచనలు జరిపారు. ఆర్థికమంత్రి సి. సుబ్రహ్మణ్యంగారు, ఆంధ్ర మంత్రులు టాయకంటి శంకరరెడ్డి, బలుసు ప్రభాకర పట్టాభి రామారావు, నారు రంగారెడ్డిగారలు హాజరయ్యారు.

మద్రాసు ప్రభుత్వ అభివృద్ధిశాఖ కార్యదర్శి శ్రీ లోబో ప్రభో ఇవాళ ఉదయం కర్నూలుజిల్లా పర్యటన నుంచి తిరిగివచ్చి, వంటి గంటలకు ముఖ్యమంత్రికి తమ నివేదికను సమర్పించారు. వారి నివేదిక 80 పేజీలు ఉన్నదనీ, కర్నూలులోగల సౌకర్యాసౌకర్యాలు, మంచి చెడ్డలు అందులో చర్చింపబడినవనీ ఆంధ్రపత్రిక ప్రతినిధికి తెలుస్తోంది. తేను ఉన్న వరిస్థితులను ఉన్నటుల చెప్పడానికి నియోగింపబడ్డాను. కర్నూలు అనే పట్టణం తాత్కాలిక రాజధాని అని చేసిన నిర్ణయం తిరుగులేదనే భావంపై జాబితేదికి ఆధారపడింది. వారు ఎట్టి నిర్ణయాధికారములేదు. వారు నివేదికను ముఖ్య మంత్రికి సమర్పిస్తామనీ లోబో ప్రభుగారు పత్రికా ప్రతినిధులతో చెప్పారు.

నివేదికలోని విషయాలు చెప్పడానికి తమకు అధికారంలేదనీ, ముఖ్యమంత్రే చెప్పవలసినదంటుంటనే కార్యదర్శి లోబో ప్రభుగారు చెప్పారు.

నివేదికాంశాలు

కర్నూలు తాత్కాలిక రాజధానిగా ఉండటానికి, కార్యాలయాలు అన్నీ ఏకకాలంలో తరలిస్తే తగిన సౌకర్యాలు లేవనీ, కొన్ని కార్యాలయాలు మాత్రము అక్టోబరు ఒకటవ తేదీ లోపల తరలించవలసి ఉంటుందనీ వారి నివేదికలో ఉదహరించబడినటులు తెలుస్తోంది. కలెక్టరు కార్యాలయాన్ని నంద్యాలకు మార్చవలసి ఉంటుందనీ, జిల్లాబోర్డు కార్యాలయాన్ని నంద్యాలలోని పబ్లిక్ కలెక్టరు కార్యాలయాన్ని బనగానపల్లికి మార్చవలసి ఉంటుందని వారు సూచించారట. బనగానపల్లిలోని భవనాలు చాలా పురాతనమైనవనీ ప్రభుత్వ కార్యాలయాలు అక్కడ మార్చడానికి సౌకర్యాలు లేవని వారు నివేదించారట.

ప్రస్తుతము ఉండే భవనాలలో 47 మంది ఇప్పటి అద్దెలకు 25% పైన ఇచ్చి పట్టయితే తమ ఇళ్లను వెంటనే ఇస్తామన్నారనీ తెలుస్తోంది.

వెయ్యిభవనాలు ఏవాదిలోగా కట్టడానికి స్థానికులు సంసిద్ధంగా ఉన్నారనీ ప్రభుత్వం కొంత పరిశీలనం చేసి పట్టయితే వెంటనే వారు దానికి ఉపక్రమించగలరని వారు సూచించినట్టు అభావింపబడుతోంది. 50% అప్పులక్రింద ఇస్తే తక్కువపనికి ప్రారంభించగలమని కొందరు నివేదించారట ఈ సందర్భంలో పారిశ్రామిక చట్టంక్రింద ఇచ్చే ఋణాల నిబంధనలు కొంత సడలించి, ధనం ఇచ్చినట్లయితే భవనాలు కొందరు కట్టగలమన్నారట. ఏమి పిర్యాటు చేసినా అది తాత్కాలికమనే దృష్టితో అధికవ్యయం లేకుండానూ లేక రాజధాని అక్కడనుంచి తరలించినప్పుడు అవి నిష్ప్రయోజనమైనవని గానకుండానూ ఉండేట్టు తెయ్యాలని వారు సూచించినటులు తెలుస్తోంది.

కర్నూలునుంచి జిల్లాజడ్జి కోర్టును మార్చవలసిన న్యాయవాదులు తీవ్ర అసంతృప్తిని తెలియజేశారనీ ఇంతకాలంగా ఇట్లు వసతులు కల్పించుకున్నవారికి స్థలభ్రష్టత్వం కలుగచేయడం కార్యంగానదని వారు అభిప్రాయపడుతున్నట్లు సూచనా తెలుస్తోంది.

తాత్కాలిక రాజధానికి కావలసిన కూలీలన్నీ అమర్చుకోవడానికి, కార్యాలయాలు నెలకొల్పడానికి తగిన వసతి సౌకర్యాలు అక్కడ లేవనీ, అవి క్రమంగా, తాత్కాలిక రాజధానికి అవసరమైనవరకే అమర్చుకోవలసి ఉంటుందనీ నివేదికలో తెలియజేశారట. ప్రభుత్వం తన చర్య తీసుకోవడానికి నివేదికలు సంపదలసిందిగా జిల్లా అధికారులను ప్రభుత్వంవారు కోరారు.

రోజెన్ బర్గ్ దంపతుల ఉరి

నగరంలోని అమెరికన్ కార్యాలయం ముందు ప్రదర్శనలు

మద్రాసు, జూన్ 23: నిన్న సాయంత్రం సుమారు 200 మందికల జనసమూహము మౌంటు రోడులో అమెరికా సమాచారశాఖ కార్యాలయం ఎదుట కమ్యూనిస్టు పతాకలతో శోభలు వేస్తూ ఆటం రహస్యాన్ని రహస్యపు అందజేసిన రోజెన్బర్గ్ దంపతులను అమెరికా అధికారులు ఉరితీసినందుకు ఆవేదనను సూచకంగా ప్రదర్శన చేశారు.

వారు "అమెరికా హత్య" అని వ్రాయబడిన ఒక బోర్డును ఆ కార్యాలయం ఎదురుగా నుంచుపెట్టి భవనం యొక్క గొప్ప అద్దాలపై రాళ్లు విసిరి వాటిని పగులగొట్టారు. ఈ అల్లరి సూచనగా అమెరికన్ కార్యాలయానికి 8000 నష్టం కలిగింది. ప్రదర్శకులు యిద్దరు ముగ్గురుగా స్ట్రీట్ రోడు చెందిపైపమార్గాలనుండి యితరులకు తెలియని విధముగావచ్చి దాదాపు 6 గం. లకు యారీతిగా అల్లరిచేశారు. పోలీసులు బందోబస్తు చేయడిన దిక్పిలొక్కుతీసుకుపెట్టిన తరువాత వారు భవనం మీద రాళ్ళు విసిరారు. కట్టడం క్రిందిభాగంలో రెండు పెద్దపైజా అద్దాలు ఒకటవ అంతస్తులో అయిదు అద్దాలు రెండవ దానిలో ఒక అద్దము విరిగిపోయినయి. ఈ సంఘటన అయిదునిమిషాలు సేపు మాత్రమే జరిగింది. పోలీసులు 15 నిమిషాలుఆలస్యంగా వచ్చారు. అప్పటికి ప్రదర్శకులంతా వెళ్లిపోయారు. ప్రదర్శకులలో కొందరు స్త్రీలు కూడా ఉండినారు. పోలీసులు ఆ భవనమును రాత్రియంతా కాపలా కాశారు. నిన్నరాత్రి పోలీసువారు సుమారు 12 స్థలాలపై దాడిచేశారు. అందులో చింతాద్రిపేట, బ్రాడ్వేలలో కమ్యూనిస్టు కార్యాలయాలను కూడా వారు శోధనచేసి కమ్యూనిస్టు పార్టీలో అనుబంధించారని 36 మందిని కస్టడీలో తీసుకొన్నారు. నిన్న సాయంత్రం ప్రదర్శనము కమ్యూనిస్టు పార్టీవారు ఏర్పాటుచేశారని యెంతబడుతున్నది.

నిన్న అమెరికా ప్రచార కార్యాలయంపైన దాడిజరిగిందని పోలీసులు కస్టడీలో తీసుకొన్న యిరవైమందిలో కార్పొరేషను కౌన్సిలరు శ్రీ పి. కనకప్పన్ మరియు యిద్దరు ముగ్గురు స్త్రీలు యుండినారు. వారిని ఆ రోజే పోలీసు డిప్యూటీ కమిషనరు నేరాలు ఎదుట హాజరు హాజరు చేయగా శ్రీ కనకప్పన్ మరి నలుగురు యిరవైరూపాయలకు తతిమా వారినందరి రూ 500 పూచీ తీసుకొని అందరిని విడిచిపెట్టారు.

పరస్పర భద్రతా ఒడంబడిక

రీకి ఐసెన్‌హోవర్ చేసిన ప్రతిపాదన ఉపసంహరణ

వాషింగ్టన్, జూన్ 23: దక్షిణ కొరియాతో పరస్పర భద్రతా ఒడంబడిక చేసుకొంటామని ఇదివరలో అధ్యక్షుడు సింగ్మన్‌రీకి కావచేసిన ప్రతిపాదనను అమెరికా అధ్యక్షుడు ఐసెన్‌హోవర్ నిలిపివేసినట్లు ఇవ్వాళ వార్తలుపొక్కాయి.

ఈ వార్తలు అధికారికంగా వస్తువడలేదు.

హైద్రాబాద్ గృహనిర్మాణ పథకానికు 60 లక్షల ధన సహాయం

కేంద్రాన్ని అభ్యర్థించడానికి మంత్రి ప్రయాణం

కాంకార్, జూన్ 23: బస్తాలోని జాతీయ సేవాసేవలను పురస్కరించుకొని పంచవర్ష ప్రణాళికకు ఒక పథకం తయారైంది. ఇక్కడ సమావేశమవుతూండిన జాతులరాజ్యాల సంఘం దానిని ఆమోదించింది.

అమెరికా, బర్మా, కాయిలాండ్, జాతీయసేవా ప్రతినిధులతో కూడిన ఈ సంఘం మే 22 నుంచీ ఇక్కడ ఈ విషయమై చర్చలు జరుపుతూవుంది.

తుదకు అందరూ ఆమోదించిన పథకాన్ని ఇవ్వాళ అమెరికా రాయబారి కార్యాలయంద్వారా విడుదలచేశారు. తూర్పు ఇండోనేషియా ఈ పనులను మిచిగా, కాయిలాండ్‌కు మిగతాలలో చేర్చి, అక్కడ్నించి పోరోజా సంఘాలని నిర్ణయించారు.

35 కొత్త బస్సుల కొనుగోలు

ట్రాములు పోయినప్పటినుంచీ రోజుకు 36 వేల ఆదాయం

మద్రాసు, జూన్ 23: మద్రాసు ప్రభుత్వం ట్రాన్సుపోర్టు శాఖవారు కొంతకాలంక్రిందట రూ 36000 విలువచేసే 35 కొత్త బస్సులు కొనియున్నారని వాటికి కెంగూరులో షెడ్లు నిర్మించిన మీదట మద్రాసుకు రాగలవని తెలుపబడుతున్నది. ఈ బస్సులలో 47 మంది ప్రయాణం చేయవచ్చును. అట్టి మొదటి బస్సు జూలై 1 వ తేదీనుండి మద్రాసులో నడవగలదు. ట్రాములుబండ్లు నిలిచిపోయాక బస్సులవల్ల రోజుకు సగటున 36000 రూపాయలు ఆదాయం వస్తున్నది. అయితే నిన్నటిరోజున ఘోరం రికార్డు వసూలు రూ 39000 [illegible]

ఓవర్సీర్స్ కోర్సులు

ఈ కోర్సు పూర్తిచేసిన, జీతము రు. 100/- ల నుండి 300/- వరకు నెలకు సంపాదించుకుందురు.

* ఆసక్తికరమగు ఉద్యోగాభ్యర్థులు
* పొడుగు భరితములు
* పరిశీలనాట్ తరగతులు
* పోస్టులు వసతి

మా పేరుతో పెంటనే వ్రాయండి. ప్రాస్పెక్టస్ ఉచితం. పూర్తి వివరాలకు కంటెంట్ కూపన్ పంపండి.

మోడర్న్ టుటోరియల్ కాలేజి, ఆర్, పైలాపూడి - మద్రాసు-4.

ప్రకటన

పల్లెగ్రామంలో నివసిస్తున్నారా, మీరు గిస్తు, క్రెడిట్ & ఎంప్లాయిమెంట్ వివరాలు, అమ్మి ప్రతివారు రు. 300/- సంపాదించగోరువారు కావాలి. పాంపిల్సు ఉచితం.

Lion Fabrics Mills, Ludhiana.

ప్రపంచమంతా నమ్మివేర్చిన గడియారం కథలు! చూడండి.



రు. 1965 పైన "కె" బోర్డు కేస్ సహజమైన తళ తళ పాత కొత్త
15 జాన్, రో- గో. 10 పైగ్రాన్ రు. 60 రు. 40
" 20 రు 72 రు 52
15 " ఆల్ట్రా 5 రు. 74 రు 44
రేడియంతో కూడిన గడియారం రు. 15 రు. 10
నెలవారీ కోరిక ఉచితంగా పంపబడును.

Style Watch Co.
Post. Box. No. 6851, Calcutta-7

మనోహ్లాదమైన చల్లదనం హాయికలిగించును

బెంగాల్ కెమికల్ వారి
గోల్డెన్ అమ్రా
తల పూత

కాని జాగ్రత్త, సువాసన పాటలేనివి. పుష్కలముగా శిరోజములను పెంచుటకు ప్రత్యక్షమైనది.

●

వేడి నుండి వాడటం మొదలు పెట్టండి. పెద్ద పాకెట్ ఇప్పటి రోజు దొరకును.

బెంగాల్ కెమికల్
కలకత్తా - బొంబాయి - కాన్పూర్
పి. ఎం. బేయర్ & కంపెనీ,
41, బందరువీధి, మద్రాసు.

కేసరి రత్న త్రయము

లోధ్ర
పాత్రాదిగల రోగ నివారిణి
తీవ్ర వ్యాధులన్నింటికి, హిస్టీరియా, కీళ్ల నొప్పులు, నిద్రలేకపోవడం, ఆతిథ్యం, మంద బుద్ధం, దగ్గు, ఉబ్బసం, తలనొప్పి, పడుచొప్పు మున్నగువాటికి శ్రీరామకవచ.

అమృత
రక్తాన్ని పరిశుభ్ర పరచగల
దివ్యౌషధం
పాండువ్యాధి, అజీర్తి మలబద్ధకం బ్రోయిస్-పాగ్, అశక్తత, జ్ఞాపకశక్తి విహీనత, మందబుద్ధి, దర్శరోగాలను కష్టే మదుదుస్తుంది.

అర్క
జ్వర రోగ నివారిణి
ఇన్ఫ్లుయెంజా, టైఫాయిడ్, మలేరియా మున్నగు అన్నిరకముల జ్వరములకు దివ్యౌషధం. స్ప్లీన్ లివర్ వ్యాధులకు కూడా శ్రీరామకవచ.

కేటలాగు కొరకు వ్రాయండి.

కేసరి కుటీరం
లిమిటెడ్
కాయ పేట : మద్రాసు-14
ఒరిస్సా, నైజాము, ఆంధ్రా.
తమిళ జిల్లాలకు ఏజెంట్లు
శ్రీ సీతారామ జనరల్ స్టోర్సు
అరంతురం. పీఠాపురం. బెజవాడ
మదురై.

2 సంవత్సరముల అనుభవము గల
రెడ్డి అండ్ కో.(లిమిటెడ్)
అద్భుతమైన చర్మరోగ నిపుణులు
మధు, బుద్ధి క్యారంటీ చికిత్స
కేవలం ఒక తైలము
రెడ్డి అండ్ కో., గోపాలపురం
(పయనీయరు మార్గ్ జిల్లా)

గ్రామ ప్రజాభివృద్ధికి 21 కోట్ల పథకం

గ్రామపంచాయతీల కృషి

లక్నో, జూన్ 21: పంచవర్ష ప్రణాళిక క్రింద గ్రామీణుల శ్రేయోభివృద్ధిపథకాలన్ని హెచ్చింపబూనిన ఉత్తర ప్రదేశములో గ్రామపంచాయతీలు 21 కోట్ల రూపాయల వ్యయం తయారుచేశాయి. ఈ పథకం నిర్వహణకు శాసనీయ ప్రభుత్వం ద్రవ్యసేకరణ యత్నిస్తున్నదట. గ్రామ పంచాయతీ విరాళాలు, ఇచ్చిన కాయకష్టం మూలముగ ఈ ద్రవ్యం సేకరిస్తారు.

78 వేల మైళ్ల రోడ్లు నిర్మించడమూ 86 వేల బావులు తవ్వడమూ, 36 వేల కాలువలు త్రవ్వడమూ, 18 వేల పుస్తక భాండాగారాలు స్థాపించడమూ ఈ అభివృద్ధి కార్యక్రమంలో అంతర్భాగంగా వున్నాయి.

జపానీస్ పద్ధతిలో వరి సాగు

లక్నో, జూన్ 21: ఉత్తరప్రదేశ్ లో 8 జిల్లాలలో 80 వేల ఎకరాలు జపానీస్ పరిపాటి ప్రకారం సాగుచేయవలసి అధికారులకు ఆదేశాలు వెలువడినాయి. ఈ జిల్లాలలో 61 ఎకరాల పొలములు వున్నాయి. 12 వేల మైళ్ల ఎకరాల పొలాలకు ఈ జాతి పరిపాటి కుదురుతుంది. రయితులకు సందేహాలకు రాష్ట్రీయ ప్రభుత్వం కేంద్రీకరించి 29 వేల బృందాలు అవసరమైనచో పని చేయుటకు సిద్ధమని తెలుపుతున్నది.

రేడియో

గురువారం జూన్ 25 వ తేదీ

విజయవాడ

ఉ॥ 7.0 తెలుగున వా॥ 7.15 సుప్రభాతం (వి) కచే 7.30 మద్రాసుకచే 8-0 ఆంగ్లమున వా॥

మా॥ 1.0 మద్రాసు (వి) కచే 1.30 మద్రాసు (ఎ) కచే 1.40 హిందీలో వా॥ 1-50 తెలుగున వా॥ 4 0 వాద్య సంగీతము.

సా॥ 5.30 బేతరకోండ సీతాలక్ష్మి (గాత్రం) 5.50 తోలుబొమ్మ అప్పలాచార్యులు వీణ 6-10 భజగోవిందం ప్రవచనం 6-15 సంగీత రసాలు 6-30 గ్రామస్థుల కార్యక్రమం 7-0 తెలుగున వా॥ 7-15 గ్రామస్థుల కార్యక్రమం 7-30 గానసుధ (వి) 7-45 కౌలచక్రం (వార్తా సమీక్ష) 8-0 ఆంధ్రదేశపు జానపద గేయాలు 8-15 బేతరకోండ సీతాలక్ష్మి (గాత్రం) 8-30 తోలుబొమ్మ అప్పలాచార్యులు వీణ 9-0 ఆంగ్లమున వా॥ 9-15 కీర్తనలు ఎస్. దుర్గాప్రసాద్.

మద్రాసు (ఎ)

ఉ॥ 7-0 స్వాగతం 7-15 తమిళ మున వా॥ 7-30 ఎస్. పట్టాభిరామన్ (గాత్రం) 8-0 ఆంగ్లమున వా॥

మ 12-30 మంగళం కామకూటి (గాత్రం) 1 మహిళా ముందలి, 1-30 గీతమంజరి (వి) 1.40 హిందీలో వా॥ 1-50 స్థానమంజరి (వి) 2 తమిళ మున వా॥ 2-10 మద్రాసు (వి) కచే, 4-30 పాశ్చాత్య సంగీతం (వి)

సా॥ 5-30 మహరాజు కాలేజి కళాశాల్ బ్యాండ్, 6 ఆంగ్లమున వా॥ 6-15 పాశ్చాత్య మహా జేబర్ (గాత్రం) 7 క్లారినెట్: నిలయ విద్వాంసుడు 7-15 తమిళ మున వా॥ 7-30 పుస్తక విమర్శన (తమిళం) 7.45 మద్రాసు (వి) కచే, 8-15 మహారాజపురం విశ్వనాథ అయ్యర్, 9 ఆంగ్లమున వా॥ ఆటవిడాలపాలు సంగీతం (ఆంగ్ల ప్రసంగం) 9.30 కామాయ్ (వి) 10 పాశ్చాత్య సంగీతం (వి)

మద్రాసు (వి)

ఉ 7 తెలుగున వా॥ 7-15 ఉదయ గానం (వి) 7.30 మద్రాసు (ఎ) కచే మ 12 కార్మికుల కార్యక్రమం, 12 30 మద్రాసు (ఎ) కచే, గీతమంజరి (వి) 1-30 ఆంగ్లమున వా॥ కృష్ణ, 1-40 గీతమంజరి (వి) 1-50 తెలుగున వా॥ 2 విద్యార్థులకు విద్వాంసులు 2-55 ఎస్. రంగనాథన్ వీణ 4 జి. యస్. పంచభాష (గాత్రం) 4-30 మద్రాసు (ఎ) కచే. సా॥ 5-30 మద్రాసు (ఎ) కచే 6-15 హెచ్. రామచంద్రరావు వేణువు 6-30 గ్రామస్థుల కార్యక్రమం 7-30 ఇతిహాస పరిశీలన హాస్యప్రహసన 7-45 ఓంకారనాథ్ శాస్త్రి (వి) 8 ఆంధ్ర దేశ జానపదగేయాలు 8-15 మదరాసు (ఎ) కచే 9-30 వి. ఎస్. కృష్ణమూర్తి 10 గ్రోలిలు కోరిక పాటలు (వి)

హైదరాబాదు

ఉ॥ 6.55 ప్రభాతగీతి (వి) 7 తెలుగున వా॥ 7.45 పి. చెల్లప్ప (గాత్రం) 8 ఆంగ్లమున వా॥ 8-15 హిందీలో వా॥ 8-30 ఎస్. వి. రత్నం భజన 8-45 కాపూరావ్ ఖయాల్ లలిత 9.5 మహమ్మద్ జబీర్ భజన్ మ॥ 12-30 వార్త, గీత (వి) 12-50 మరాఠీలో వా॥ 1 శ్రీ వసంత్ 1-30 ఎస్. సుబ్బులక్ష్మి (వి) 2-48 పల్లవి గంధర్వరావు వేణువు (వి) 4-50 తెలుగున వా॥

సా॥ 5.30 కాలవిడోదం 6 మహమ్మద్ జబీర్ భజన్ 6-10 స్థానిక ప్రసారములు 6-15 కాపూరావ్ ఖయాల్ మాండలకంటి 6-55 ఎస్. వి. రత్నం భజన్ 6-45 గ్రామసీమ గీతావళి 7 తెలుగున వా॥ 7-15 గ్రామసీమ 7-45 కన్నడమున వా॥ 8 ఉర్దూలో వా॥ 8-15 బ్రాహ్మీ భారతంలో వివాహ సీమలు అనువాదకి (హిందీ ప్రసంగం) 8-30 మహమ్మద్ జబీర్ భజన్ 8-40 కాపూరావ్ ఖయాల్ 9 ఆంగ్లమున వా॥ 9-15 పి. ఆర్. ఇసం (గాత్రం).

పార్వతీపురం తాలూకాలో సీటివనర్లు

కేంద్ర కార్మిక మంత్రికి విజ్ఞప్తి

పార్వతీపురం, జూన్ 19: కేంద్ర కార్మిక మంత్రి వి. వి. గిరి గారు శ్రీకాకుళం జిల్లాలో పర్యటించిన సందర్భంలో పార్వతీపురం తాలూకా ప్రజల తరఫున కాపవిప్పుడు చంద్రదూదామణి దేవి గారు ఆయన కొక విజ్ఞప్తి సమర్పించారు. ఆ విజ్ఞప్తిలో ఈ విధంగా వున్నది:

వర్షాభావంవల్ల మా ప్రాంతంలోని చెరువులు, బావులు అడుగంటి పోయినవి. గడ్డిగుడ్డ, పట్టిగడ్డ, జొన్న వరి అనపట్టల నిల్వలు తగ్గడం కొంతవరకు పనిజరిగి మా కూలి కాలం తరువరకు పనిజరిగి మా కూలి కాలం తరువరకు పనిజరిగి మా కూలి కాలం తరువ

పాతాళగంగ అదృశ్యం

చెరుకుపల్లి, జూన్ 20: ఇటీవల చెరుకుపల్లి గ్రామంలో కనుపించిన పాతాళగంగ అర్థంకరీయంగా అదృశ్యమైనదట. ఈ ప్రాంతంలో వర్షం కొద్దిగా పడినది. కాని పెనుగాలి వీచినది.

రొమ్ము దగ్గు

దగ్గులు, జలుబులు, గొంతు నొప్పి, బ్రోంకైటిస్, ఆస్తమా మొదలైనవి ప్రమాదకరమైనవి. పెప్స్ అల్పోష్ణస్థితిని నివారిస్తుంది. పెప్స్‌లోని అమూల్యమైన కొవ్వు పొరలను రొమ్ము, ఊపిరి తిత్తుల అంతర్భాగాలపై కొనకుండా. అందువల్లనే పెప్స్ పక్కగా దగ్గును నివారిస్తుంది. గుండెను అరికట్టుతుంది. జ్వరకరమైన క్రిములను నశింపచేసి, తమరోగ్యమును గొంతుకను, బ్రోంకియలను కలిగిస్తుంది. పెప్స్-వాడకంతో మీ వైద్యుడు సిఫారసు చేస్తారు.

పెప్స్ సేవించండి.

PEPS

క్రిమి సంహారకరమైన గొంతు, రొమ్ము పేస్టెట్లు.

మద్రాసు బ్రాంచ్ ఎజెంట్లు: దాదా & కంపెనీ, పాత్రుటౌన్, మద్రాసు-3.

నిజమైన హాచి. పెన్ రు. 5/-లు మాత్రమే

అమెరికన్ హ్యాండ్సు "మార్షల్" బొంపెన్ కలం, 10 నంబర్ గ్యారంటీగల నిజమైన స్విస్‌బాచి రు. 5/-లు మాత్రమే. మా వ్యాపారాభివృద్ధికి అమ్మబడును. పోస్టేజికు 1 అదనము. కాటలాగ ఇంగ్లీషులో వ్రాయండి.

NEW YORK TRADERS (A. P.)
Halka No. 5, Jullundur City.

మిషనరీ అమ్మకము

1. నిలువకగల ప్రత్యేకరకము అసలు పీల్చకు పాయింట్లు - అసలు ఒరిజినల్ అమెరికన్ సూత్రిలో తయారు చేయబడిన సైజులలో తయారైనవి.
2½"×6'—8"×6'—4"×6'-8"×6'—6"×6'
2. జి. యం. వెక్ బాల్యులు - వివిధ సైజులవియు.
3. అన్ని సైజుల అయిలు ఇంజను లుగ్గు పారిజాంటల్ & వర్టికల్ గ్రూడ్ ఆయిల్ & కిరోసిన్ పైపు.
8½ హా. శ. నుండి 44 హా. శ. వరకు, మరియు విడి భాగములున్నూ.
4. పైపులు, పైపు ఫిట్టింగులు వరసైన ధరలతో మా వద్దనున్న స్టాకు నుండి లభించును. వివరములకు:-
M/S. ఇబ్రహీం సైఫుద్దీన్ & కం. సం. 5, కంథుచెట్టి విధి జి. టి. మద్రాసు.

ఉపాధ్యాయులు కావలెను

దరఖాస్తులు 27-6-53 రోగా కరస్పాండెంటుగార్కి కావలెను. దరఖాస్తు కాపీ కడప గుంటూరుజిల్లా విద్యాశాఖాధికారి గారికి (బాపట్ల) పంపవలెను.

1 తెలుగు - బి. ఇ. డి.
2 తెలుగు - బి. ఇ. డి.
3 వ్యాయామోపాధ్యాయుడు (హైయ్యరు. ఎ యరు)
4 తెలుగుపండితుడు (సెకండు గ్రేడు)

జీతములు తరువు శైముల శోకలు బోర్డు స్కేలు ప్రకారము ఇవ్వబడును. పర్యవసుగలవారికి అధనముగా ఇవ్వబడును. రిటైరైన ఉపాధ్యాయులు, ట్రైనింగుగాని పెట్టబడ్డవారుగూడ దరఖాస్తు చేయవచ్చును.

పులిగడ్డ రామచంద్రరావు,
కరస్పాండెంటు.

వరుడు కావలెను

శిష్టకరణ జాతి 16 సం॥ కన్యకు 27 సం॥ లోపు వరుడు కావలెను ఉద్యోగిరైనా, లేక, కనీసము మ్యాట్రిక్ పైనలు క్యాసు అయి వుండవలెను. తల్లి దండ్రుల అనుమతి ముఖ్యము. మంచి కట్నంగాని, ఇంకా చదువు కొనుటకు సంవత్సరమునకు రు. 600/- చొప్పున రెండు మూడు సం॥ములు విద్యార్థి చేతనము గాని ఇవ్వబడును ఇంటి పేరు, వయస్సు, విద్య, ఊరు, తండ్రిగారి వృత్తి, ఉన్నచో ఆస్తి, మున్నగు పూర్తి వివరములు తెలుపుడు. కాస్సు నెం. 4/1127, C/o ఆంధ్ర పత్రిక, మద్రాసు—1.

ఏజెంట్లు కావలెను

దాదాపు ఆంధ్రరాష్ట్రములో జీవిత బీమా డిపార్టుమెంటునందు జోనల్ చీఫ్ ఏజెంట్లుగావియమింపబడుటకు, వ్యాపారానుభవము, స్థానిక పలుకుబడిగలిగి గౌరవకుటుంబమునకు చెందిన పరిమంది బొంబాయిలో హెడ్ ఆఫీసునుగలిగి, వివిధ బీమా వ్యాపారములు చేయు ఒక ప్రముఖ ఇన్సురెన్సు కంపెని, దరఖాస్తులు కోరుచున్నది వివరములకు: కాస్సు, నెం. 4/1139, C/o ఆంధ్ర పత్రిక, మద్రాసు - 1.

రాష్ట్రవార్తలు

చీరాల

గ్రామపంచాయతీ బోర్డువారు సమాచేశమై నూతన ప్రాథమిక విద్యావిధానం గ్రామప్రజలకు అయిష్టమైనదనీ, దీనివలన పిల్లలు పోమరిపోతులు కాగలరనీ, అందుచే ఒకవ్యవసాయ కేంద్రం కెలకొల్పి వ్యవసాయంలో పిల్లలకు తర్ఫీదు యిప్పించుట పుత్తిమనుని తీర్మానించారు.

కాకినాడ

కాకినాడ పురపాలక సంఘ సభ్యులు 19వ తేదీ బాయంకాలం ఎం. ఎస్. ఎస్. ఛార్టర్స్ హాలు సభలో సుబ్రహ్మణ్యం జరిపిన నూతనీయ బహుమానం చేసినది. సభకు మద్రాసు రిజిస్ట్రార్ బోర్డు మొదటి అధ్యక్షులు శ్రీ వి. ఎస్. కుడ్వా అధ్యక్షతన వహించారు. పురపాలకాధ్యక్షులు శ్రీ ఎం. వి. శాస్త్రిగారు మిస్ పి. లీలమ్మ సభికులకు పరిచయం చేశారు. ఆమె పాటక చేరి జరిగిన తర్వాత కుడ్వాగారు యీ జిల్లాలో తమకు గల పూర్వాపరాలను వెల్లడిచేశారు. సభికులు పేరును ప్రశంసించారు.

వాడలరేవు

శ్రీ రామలింగయ్యపట్టి 14వ తేదీన మహాజనసభ శ్రీ కొల్లు సూర్యనారాయణ అధ్యక్షతన జరిగినది. గ్రామాభివృద్ధిని గురించి, వయోజన విద్యాప్రణాళిక గురించి శ్రీ తాడి సూర్యారావు ప్రసంగించారు. తికాడి రామచంద్రరావుగారు గ్రంథాలయ ప్రయోజనాలు వివరించారు. గ్రంథాలయానికి విరాళాలిచ్చిన దాతల పేర్లు చదివి వినిపించారు.

విజయనగరం

ప్రభుత్వ పశ్చిమలో నిర్వహింపబడుచున్న హరిజన బాలబాలికల వసతి గృహం కమిటీకి శ్రీ యాకుల గోకాతమ్మయ్యబాయుడు, ఏ. ఏ. ఆర్. యూర్తి, ఏ అప్పన్నదొర, గార్లను సభ్యులుగా ప్రభుత్వం నియమించింది.

తిరుపతిలు దారుగా శ్రీ సుబ్రహ్మణ్యం పైకుదీన్ బాషాగారు ఛార్జిపుచ్చుకున్నారు.

చెరుకుపల్లి

నుళ్ళపల్లి పంచాయితీ ఆఫీసులో పూజల జగద్విజయి వెంకటరామారావుగారు పి డి యో ప్రారంభోత్సవము జరిపినారు. ఈసందర్భంలో వేలశెట్టి గోపాలరావుగారి అధ్యక్షతన సమావేశము జరిగినది. రేడియో గ్రామీణ ప్రాంతీయులయందు ఎక్కువగా సహాయకారి కాగలదని వారు అన్నారు. కారంచేడు పూనుమంతురావుగారి పందనములతో సభ ముగిసినది.

మార్కాపురం

పంచాయతీ బోర్డువారు సమావేశమై యిక్కడి ఒక ప్రముఖ కేంద్రం కేసుపరిశీలన కేంద్రం, స్థాపించుటకు గాను రు. 7 వేలు యివ్వగలమని తీర్మానిస్తూ ప్రభుత్వంవారు మంజూరు కమ్యూనిటీ ప్రాజెక్టు పథకంక్రింద 1/8 వంతు వి. కాళీ మ్యాలని కోరారు. పేదల వసతి గృహానికి గాను రు. 8 వేలు మంజూరు చేస్తూ ప్రభుత్వం వారి విజ్ఞప్తి యిండియ జయసూర్యగారు అక్కడి నుంచి ఇవాళ తిరిగివచ్చారు.

కృష్ణానది నీటిమట్టం

విజయవాడ, జూన్ 22: ఈ రుధ్యాహ్నం 2.30 గం॥ లకు కృష్ణానదిలో నీరు అవరట్టకు 4 అడుగులు పైగా ఉన్నది. తూర్పు డెల్టాపంట కాల్వలకు నీరు సప్లయి చేసే పెద్ద తూములుగుండా పోతుండకు 2729 ఘనపుటడుగుల నీరు ప్రవహిస్తోంది. నీరు పరగరం తూము గుండా 3240 ఘనపుటడుగులనీరు ప్రవహిస్తోంది.

పెడగాపెల పర్రు

అధ్యక్షులు శ్రీ అరేమండి రామయ్యగారు సభ్యులు-అరేమండి వెంకటరామయ్య, పెన్నం రామకృష్ణయ్య, కాళ్లూరి వెంకటరామదాసు, కర్రి బోయ్ను లక్ష్మీనారాయణ, బాపిరి ధనమంతి, గాదెలపర్తి రాజారత్నం గార్లు.

తిరుపూరు

అధికారులు శ్రీ అరేమండి రామకృష్ణ కళాశాల కేంద్ర మహాదేశస్థానములవారు 19వ తేదీన యిక్కడకు వచ్చారు. పాయంత్రం శిష్యబృందానికి వారు సమాధిక పాంప్రదాయాలు, ధర్మనిష్ఠ, మున్నగువాటిని గురించి బోధించారు.

రాదర్ల

గ్రామకాంగ్రెసు అధ్యక్షులు బహిరంగసభ డా. వి. వి. యస్. శిర్మగారి అధ్యక్షతన జరిగినది. బళ్లారి ఆంధ్రుల పోరాటాన్ని బలపరుస్తూ తీర్మానించారు. కొంగర సీతారామయ్యగారు సంగధిద్రప్రాజెక్టు పథకాలలో ఆంధ్ర ప్రతినిధులు తమ ప్రాంత హక్కులను కాపాడుటకు తీవ్రకృషి జరపాలని కోరుతూ మరో తీర్మానం చేశారు.

పర్లాకిమిడి

పంచాయతీబోర్డు సమావేశం 17-వ తేదీన జరిగినది. పరిగి చెరువుపట్టు కాలువకు లక్ష్మమ్మరుదిబ్బ పడ్డగండిని వెంటనే మరమ్మతు చేయించాలని తీర్మానించారు. రాజధానిగా కర్నూలు నిర్ణయించినందుకు తమ ఆనందమతి తెలుపుతూ, అందరికీ అందుబాటులోగల విజయవాడకే తిరిగి నిర్ణయించాలని కేంద్ర ప్రభుత్వాన్ని అర్థిస్తూ తీర్మానం చేశారు సుదపల్లి రైలుప్రమాదంలో మరణించినవారి పట్ల తమసంతాపం ప్రకటిస్తూ వారి అత్మకు శాంతికలగాలని ప్రార్థించారు.

సాలూరు తాలూకాలో నీటివనర్ల అభివృద్ధి

సహాయపడమని కేంద్ర కార్మికమంత్రికి విజ్ఞప్తి

పటుపాయ్, జూన్ 19: శ్రీకాకుళం జిల్లాలోని మమ్మిడిపల్లి, మక్కువ, పురపాడు, పాలూమకరవలస, భవానీపట్నం ప్రాజెక్టులను వెంటనే నిర్మించవలసిన అవసరం వివరించుతూ కాపిన పశ్చుడు కె. వి. జానకయ్యదాసు, కె. వి. యస్. రాజుగారలు కేంద్ర కార్మికమంత్రి వి. వి. గిరిగారికి ఈనెల 17వ తేదీన ఒక విజ్ఞప్తి సమర్పించారు. ఆ విజ్ఞప్తిలో యిలా వున్నది:

శ్రీకాకుళం జిల్లాలోకల్లా పాలూరు తాలూకా అన్నివిధాల వెనుకబడి వున్నది. నీటివసర్లు తగినన్ని లేనందున ముఖ్యంగా రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఈ ప్రాంతాలలోని రైతులు వ్యవసాయమునకు వర్షంమీద ఆధారపడవలసి వున్నది. ఈ తాలూకా ప్రజలకడుగండ్లు పరిష్కారం కావాలంటే ఇక్కడి నీటివనర్ల అభివృద్ధి ప్రణాళికలో వెంటనే అమలు జరిపడం అవసరం. నీలయమ్మ చెరువుక్రింద అనేక ఎకరాలలో వ్యవసాయం జరుగుతూనే వుంది. ఇప్పుడా చెరువు కట్టలు తెగిపడుటవలన వ్యవసాయానికి ఇబ్బందిగా నున్నది ఇందువల్ల 12 గ్రామాలకు సుమారు 2500 ఎకరాలకు ఇబ్బంది కలిగిందింది. ఈ చెరువును వెంటనే మరమ్మతు చేయించడం అవసరం. మేము పైన పేర్కొన్నవి కాక ఇంకా అనేక ప్రాజెక్టుల పరిశీలన జరుపవలసివున్నది ఈ తాలూకాలోని చెరువులన్నీ పాలూరు, పొబ్బిలి, చెరుకు మొదలైన జమీందారుల ఆధీనంలో నున్నవి. వీటిలో కొన్నింటిని ప్రభుత్వం స్వాధీనం చేసుకొన్నది. ఈ చెరువులను వెంటనే బాగుచేయించడం అవసరం. ప్రభుత్వం ఈ విషయంలో తక్షణం గిరిజనులను తీసుకొనక పోయినట్లయితే ఇక్కడి ప్రజలకు కూడా రాయలసీమ ప్రజల దుర్గతి పట్టగలదని విన్నవిస్తున్నాము."

డాక్టరు జయసూర్య రాజీనామా వార్త

శుద్ధ అబద్ధమని ఖండన

హైదరాబాదు, జూన్ 22: పంజాబ్‌రాష్ట్ర పరిధిలోని ముఖ్య ప్రతిపక్షమైన పీపిల్స్ డెమొక్రటిక్ ఫ్రంటునుంచి తాను రాజీనామా పెట్టి తిప్పుకున్నట్టు ప్రచురితమైన ఒకవార్తను ఫ్రంటు అధ్యక్షుడు పార్లమెంటు సభ్యుడున్ను అయిన డాక్టరు యస్. యం. జయసూర్యగారు శుద్ధ అబద్ధమైందిగా పేర్కొంటూ గట్టిగా ఖండించారు.

పైగా ప్రభుత్వం వారి ఆహ్వానంపై మే దినోత్సవాలలో పాల్గొనడానికి గాను ఆదేశం వెళ్ళియుండిన జయసూర్యగారు అక్కడి నుంచి ఇవాళే తిరిగివచ్చారు.

చేనేతవారికి తక్షణం సహాయ పడాలి

నేతకళాశాల అధ్యక్షుని విజ్ఞప్తి

తాడేపల్లి, గూడెం జూన్ 19: రాష్ట్రంలోని చేనేత పారిశ్రామికులకు ప్రభుత్వం తక్షణం సహాయపడవలసిన అవసరం వివరించుతూ ఫూలిక చేనేత కళాశాల ప్రిన్సిపాల్ అల్లంశెట్టి శ్యామలరావుగారు ప్రకటన చేస్తున్నారు. అప్రకటనలో ఇలా వున్నది.

చేనేత పారిశ్రామికుల స్థితి గతులు దారుణంగా దిగజారిపోతున్నవి. ఇప్పటికే తమ సంతకములు ఇండ్లను తాకట్టుపెట్టి చేశారు. కనుక అప్పులు కూడా పుట్టడంలేదు. ఈ పరిస్థితిని గమనించి ప్రభుత్వం తక్షణ వారికి సహాయపడవలసిన విజ్ఞప్తి చేస్తున్నారు. కొంత కనుక ధరించి అయినా పరోక్ష ప్రభుత్వం చేనేత పరిశ్రమకు సరకగా నూలు సప్లయి చేయించాలి. సహకరణ శాఖాల ఏర్పాటు చేయించాలి. చేనేత పరిశ్రమకు పట్టు బదులు అప్పుగా యిప్పించాలి. చేనేతపారిశ్రామికుల పద్దతులకుపనికి వచ్చే యంత్రాలకు మార్కెట్టు చూపించాలి. ఇవి చాలా అవసరమైన పనులు ప్రభుత్వం తీవ్రతతో తక్షణం తీసుకుంటే చేనేత పారిశ్రామికులకు కొంతమేర కష్టనష్టం లభిస్తుంది. చేనేత పారిశ్రామికులు కూడా ఏకోన్ముఖ కృషి, పరస్పర సంప్రదింపులు, స్వయం సహాయములద్వారా తమ పనుల పరిస్థితి కొరకు కృషి చేయవలెనని విజ్ఞప్తి చేస్తున్నారు.

సహకార సంఘవిభజన

మదరాసు, జూన్ 23: ప్రకట కోటయ్య (ఎం. ఎల్. ఏ) గారు ఇల్లా ప్రశ్నిస్తున్నారు. భారతప్రభుత్వం ఆంధ్రరాష్ట్రాన్ని నిర్మించబడానికి తీర్మానించినందుకు మదరాసు రాష్ట్ర చేనేత వారి సహకార సంఘాన్ని రెండుగా విడగొట్టాలని మదరాసు రాష్ట్ర చేనేత సహకారసంఘ సర్వసభ్య సమావేశం 21 వ తేదీన తీర్మానించింది. అస్తి అప్పుల పంపకానికి కొందరు సభ్యులు గల విధిజన సంఘాన్ని సర్వ సభ్య సమావేశంవారు నియమించారు. అదే విధంగా సహకార బ్యాంకు, భూమి తనఖాబ్యాంకుల విభజనజరుగుతోంది. ఈ మూడింటి విభజనకు ముగ్గురు డెప్యూటీ రిజిస్ట్రార్లను నియమిస్తారని రూఢిగా తెలుస్తోంది. వారు పరిశీలన మదరాసు రాష్ట్రంలో ఉండిపోయే రిజిస్ట్రాయ క్రింద కాకేదారుగా వుండవలసి ఉంటుంది. వారి కాకేదారు లైవప్పుడు ఆంధ్రులకు జరిగే అన్యాయాన్ని గట్టిగా వారు అరికట్టలేరు. అందువల్ల ఆంధ్ర సహకారశాఖ రిజిస్ట్రారును వెంటనే నియమించడం సబబు న్యాయం. సమానహోదా గలిగిఉన్న ప్రస్తుత ఎటి అన్యాయాన్ని వారు ఉద్యోగి ఎదుర్కొనగలరు.

క్రీడారంగం

హైదరాబాద్ బాడ్మింటన్‌లో మిసెస్ మాణిక్లాల్ గెలుపు

మంకడ్ క్రికెట్‌నుంచి విరమించలేదట

హైదరాబాద్, జూన్ 22: నిజాం దరాబాద్ పార్సీక్లబ్‌లో జరుగుతున్న దక్షిణభారత పటేల్ కాప్ బాడ్మింటన్ టూర్నమెంటులో మద్రాసు ప్రతినిధి మిసెస్ మాణిక్లాల్ చేతు శ్రీలంక సింగిల్స్ ఫైనల్సులో మిస్ ఫరీదా (హైదరాబాద్)ను ఓడించింది. (11-8, 11-6.)

మిక్స్‌డ్ డబుల్స్‌లో మిసెస్ ఫరీదా, దస్తగీర్‌లు, మాణిక్లాల్, మహిమీద్ హుసేన్‌లు ఫైనల్సుకు వచ్చారు. పురుషుల డబుల్స్‌లో హాల్వీ, హెచ్. వి. శాస్త్రి (మైసూరు) హైదరాబాద్ ప్రతినిధులయిన రజా, అహమద్ హుసేన్‌లను ఓడించారు.

వింబుల్డన్ టెన్నిస్ పోటీలు ప్రారంభం

లండన్, జూన్ 22: ప్రపంచ ప్రఖ్యాతిగలిగిన వింబుల్డన్ లాన్ టెన్నిస్ ఛాంపియన్‌షిప్ పోటీలు నేడు ప్రారంభమయినవి. ఇండియా జూనియర్ ఛాంపియన్ ఆర్. కృష్ణన్ ఆస్ట్రేలియన్ ప్రతినిధుల్లో ఒకడయిన ఎం. జి రోజ్ చేతిలో ఓడిపోయినాడు. ఆస్ట్రేలియా ప్రముఖుల్లో ఒకడయిన నాథ్ శివజ్జాన గ్రామణీకంటే ప్రముఖులు ఇందుకు వ్యతిరేకంగా అందోళన పాగిందడం అన్యాయం. అవసరమూ. అగ్రమను ఐన ఈ అందోళనకు వ్యక్తిపేర్పు పలవేంది గా కాంతి కాములందరికీ విజ్ఞప్తి చేస్తున్నాను."

ప్రభుత్వం చర్యలు తీసుకుంటూనే వుండట

మద్రాసు, జూన్ 22: "తిరుత్తిలో తమిళ ఆందోళనపరుల విధ్వంసకర పనులను తీవ్రంగా అణచివేయ ప్రభుత్వం చర్యతీసుకుంటోంది. వారి అల్లరులు తగ్గిపోయినట్లే" అని మద్రాసు ప్రభుత్వ ప్రతినిధి ఒకరు ఇవాళ పత్రికా ప్రతినిధులతో తెలియచేశారు.

మంకడ్ టెస్ట్ క్రికెట్‌నుంచి విరమించలేదట

లండన్, జూన్ 22: ఇండియా క్రికెట్ యూనియన్ వినోదుమంకడ్ తాను టెస్ట్ క్రికెట్ నుంచి విరమించుకున్నట్లు ఇటీవల ప్రచారమైనదానిని కొట్టివేశారు. తాను కుటుంబంతో ఇండియాకు వెళ్ళి అమీదట అవి షయమై నిర్ణయం చేస్తానని అయన తెలియజేశారు.

బోల్టింగ్ టెస్ట్ క్లబ్ తరపున ఆడుటానికి మరి 2 సం॥ పాటు అయన కాంట్రాక్టును పొడిగించారు.

యార్క్‌షైర్-ఆస్ట్రేలియా క్రికెట్

షెఫీల్డ్, జూన్ 22:— యార్క్‌షైర్, ఆస్ట్రేలియా క్రికెట్ జట్లమధ్య నేటి నుండి ప్రారంభమయిన మూడు రోజుల ఆటలో నేడు యార్క్‌షైర్ మొదటి ఇన్నింగ్స్‌లో 877 పరుగులు చేయగా, ఆస్ట్రేలియా 6 వికెట్ల నష్టానికి 24 పరుగులు చేసింది.

యార్క్‌షైర్ మొదటి ఇన్నింగ్స్ హటన్ 67, లోడన్ 80, విల్సన్ 89, హాలిజే 15, బాట్సన్ 61, సట్‌క్లిఫ్ 57, యార్డ్‌లీ 11, ఇలింగ్‌వర్త్ 40, వార్డిల్ 86, క్రేవన్ 7, ఫార్డ్ (అవుటు కాలేదు) ఎక్స్‌ట్రాలు 2, మొత్తం 877.

ఆస్ట్రేలియా కాలర్లలో లిండ్వాల్ 4, జాన్‌సన్ 2, రింగ్ 3, హిల్ 1 వికెట్‌లను తీసుకున్నారు.

ఆస్ట్రేలియా-టాలన్ 0, క్రేగ్ 19. నోల్ 71, బోర్డ్ 69, మిల్లర్ (అవుటు కాలేదు) 41, డిహార్వీ 0, లిండ్వాల్ 9, రింగ్ (అవుటు కాలేదు) 18, ఎక్స్‌ట్రాలు 16, మొత్తం 6 వికెట్లకు 348.

వానలో టెస్ట్‌ఆట స్థలాలకు రక్షణ

టెస్ట్ క్రికెట్ ఆటలు ఆడుతున్న ఆటస్థలాలు వానవల్ల దెబ్బతినకుండా వాటిమీద ఏవయినా కప్పు ఏర్పాటు చేయాలన్న మదనను బ్రిటిష్ క్రికెట్ అధికారసంస్థ అయిన ఎం. సి. సి నిరాకరించింది. ఇంతవల్ల కాలంతరాలలో

(పెంట్స్‌బ్రిడ్జి గ్రౌండులోనూ మొదటి టెస్టు జరిగినప్పుడు వానకురిసి, ఆట పాగల అర్థంలేని పద్ధతిలో ముగిసిపోవలసి వచ్చినదని ఇక్కడి కాలమానంది విరసిస్తున్నారు. అక్కడి టికెట్లను జాగ్రత్తగా కప్పి వుంచినట్లయితే, ఇంగ్లండ్ గెలిచివుండేదనీ, ఆట సక్రమంగా సాగి ఉండేదనీ ఇక్కడ భావించబడుతున్నది.

డిస్కస్‌త్రోలో కొత్త ప్రపంచ రికార్డు.

న్యూయార్క్, జూన్ 22: దక్షిణ కాలిఫోర్నియా యూనివర్సిటీ ప్రతినిధి ఎస్. పెనిస్ మొన్నరాత్రి వింకన్ (కెలిఫోర్నియా) లో జరిగిన జాతీయ కాలేజ్ క్రీడోత్సవ పోటీలలో డిస్కస్‌ను 190 అ. 7/8 అం. దూరానికి విసిరి కొత్త ప్రపంచ రికార్డును స్థాపించాడు. పాత రికార్డు 186 అ. 11 అం॥ 1949 ఆగస్టులో అమెరికా పౌరుడు గార్డిక్ స్థాపించాడు.

మొన్న పుట్ గార్డులో జరిగిన అంతర్జాతీయ పోటీలలో జర్మన్ పరుగు ఛాంపియన్ వెర్నర్ బ్యూగ్ వయ్యిమీటర్ల దూరానికి కొత్త యూరపియన్ రికార్డు (2 ని. 22.2 సె.) నమోదుచేశాడు. హైంట్స్ న్యూటరర్ అనేమరొక జర్మన్ 100 మీటర్ల పరుగులో కొత్త యూరపియన్ రికార్డును (10.4 సె) 200 మీటర్లకు మరొక కొత్త రికార్డునూ (21.8 సె) స్థాపించాడు.

బెల్జియం ప్రతినిధి ఫ్రాంజ్ హెర్మన్ రెండు మీటర్ల పరుగులో కొత్త ప్రపంచ రికార్డును (8 ని 6.6 సె) పాతరికార్డును బద్దలుకొట్టి కొత్తదుగా 1948 ఒలింపిక్స్‌లో స్థాపించాడు (8 ని 18.6 సె)

మారథాన్ ఈతలో ఈజిప్టు గెలుపు

పారిస్, జూన్ 21: ఈ వేళ ఇక్కడి సీన్‌నదిలో, ప్రవాహానికి వాలుగా, జరిగిన 28 కిలో మీటర్ల (17½ మైళ్లు) మారథాన్ ఈతపందెంలో మొదటి బాలను స్థానాలను ఈజిప్టు ప్రతినిధులకే వచ్చినవి.

1951 లో ఇంగ్లీషు ఛానెల్‌ను ఈదిన హసన్ అహమద్, ఎ. హుయిస్ లు వారాన్ను సమానంగా మొదటిస్థానంలో వచ్చారు (4 గం॥ 56 ని. 40 సె) ఛానెల్ ఈతరికార్డు స్థాపించిన హసన్ అబ్దుల్ రహీం మూడో వాడుగానూ, హసన్ అబూబకర్ నాలుగో వాడుగానూ వచ్చారు.

ఫెసిడెన్సీ ఫుట్‌బాల్

మద్రాసు, జూన్ 22: ఇవ్వడికక్కడ జరుగుతున్న కేవ్ ఫెసిడెన్సీ ఫుట్‌బాల్ టోర్నమెంటులో నిన్నటి యంత్రంతరువాత సంగ్రహం ఫెసిజట్టు మద్రాసు జట్టు 89 వ సూర్యా ప్రెయి నింగ్ సెంటర్ (బేరాడోర్) జట్టు మీద ఘనవిజయాన్ని సాధించి సెమీ ఫైనల్సుకు ప్రవేశించింది. నింగో 4 గోలులు చేయగా, సూర్యాజట్టు ఒక్కటి కూడా చేయలేకపోయింది. నింగో తరపున తంగరాజ్ 3, పాలుకిసం 1 గోలులను చేశారు.

ఎవరెస్ట్ విజేతలకు నేపాల్ ప్రభుత్వ సత్కారం

కాట్మాండూ, జూన్ 22: నేపాల్ ప్రభుత్వం నేడు ఎవరెస్టు విజేతలకు దర్బారులో బహుమతులిచ్చి సత్కరించింది. హిల్లరీ, టెన్సింగ్ జార్జికి 10 వేల రూపాయల రొక్కం, సర్ ఎడ్మండ్ హిలరీ, కర్నల్ హంట్‌లకు రత్నచిహ్నములు ఇచ్చారు. పెద్దరాణి తమకు బహూకరించింది ప్రధానిగోయిరాలా తిరిగి నేపాలు, అవసరమయిన వారికి వరగ సూచనలు అందజేసిన భారత ప్రభుత్వాన్ని ప్రశంసించారు.

నేడు బ్రిటిష్ రాయబారి కార్యాలయంవద్దగల టెన్సింగ్, హిలరీ, హంట్‌ల కొండలనుఎక్కి దుస్తులు

గాంధీ భవనంలో కొత్త సభామండపం

ముఖ్యమంత్రి చే పునాది రాయి స్థాపన

హైదరాబాదు, జూన్ 22: ప్రస్తుతం హైదరాబాదు ప్రదేశకాంగ్రెసు కార్యస్థానమైయున్న గాంధీ భవనానికి అనుబంధంగా ఒక కొత్త సభామండపాన్ని నిర్మించడానికి హైదరాబాదు ముఖ్యమంత్రి బూర్గుల రామకృష్ణరావుగారు ఇవాళ పునాదిరాయి వేశారు. ఈనిర్మింపతలపెట్టిన సభామండపం సంస్థానంలో కెల్లా పెద్దదిగా ఉంటుంది. అందులో సుమారు 8500 మంది ధారాళంగా కూర్చోవచ్చు. ఈసభామండప నిర్మాణానికి లక్షయాభైవేల రూపాయలు ఖర్చు అవుతుందని అనుకొంటున్నారు. (స్వ. వి.)

పేపరు, భారతపిలింస్ శాఖవారిని ఫొటోలు తీసుకొనిచ్చారు.

బ్రిటనుకు కాపలపిందని కార్నీవిల్ కర్నల్ హంట్ తిరిగి మరొకసారి అభ్యర్థించబడ్డట్లు తెలుస్తున్నది.

ఆంధ్రరాష్ట్ర క్యారమ్‌పోటీ పందేములు

కొల్లూరు, జూన్ 22: గుంటూరు జిల్లా కొల్లూరుగ్రామమునందు జాతీయ కేలర్ల తేదీనుండి ఆంధ్ర రాష్ట్ర క్యారమ్ గేమ్సు పోటీలు పందేములు ప్రారంభింపబడును. ఇందు శ్రీ గుమ్మడి సీతారామయ్య కార్యదర్శిగా ఒక కార్యనిర్వాహకవర్గ మేర్పరచబడెను. యీపోటీలలో పాల్గొనుదుమ్రులందరునూ తమ దరఖాస్తులను జూలైకేల 1వ తేదీలోగా శ్రీ కార్యదర్శిగారి పేరిట పంపుకొనవలెను. ఇందు విషయమై వివరములు కావల్సినవారు శ్రీ కార్యదర్శి పేరిట వ్రాయవలెను.

unanimous

PEOPLE'S CHOICE

Sole Distributors for India
KIRON & CO., LTD.
BOMBAY - CALCUTTA - MADRAS

మద్రాసు బ్రాంచి:- కిరణ & కంపెని లిమిటెడ్, 88, జార్జియా మొదలి వీధి, జి. టి. మద్రాసు.

ఐ.ఎఫ్.ఎస్., ఐ.ఎ.ఎస్., ఐ. పి. ఎస్. ఫలితాలు

ఉత్తీర్ణులైన ఆంధ్రఅభ్యర్థుల పేర్లు

న్యూఢిల్లీ, జూన్ 23: యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమీషన్ 1952 నవంబర్, అక్టోబర్‌లలో జరిపిన ఇండియన్ ఫారెస్ట్ సర్వీస్, ఇండియన్ అడ్మినిస్ట్రేటివ్ సర్వీస్, ఇండియన్ పోలీస్ సర్వీస్ పరీక్షలు తాలూకు ఫలితాలు ఇవ్వాళ ప్రకటితమైనాయి.

మొదటి రెండు పరీక్షలలో 191 మంది, చివరి దాంట్లో 130 మంది ఉత్తీర్ణులైనారు. ఖాళీలేర్పడి వచ్చిన్నట్లు ఈ ఉత్తీర్ణులయిన వారికి వరసగా ఉద్యోగాలిస్తారు.

ఐ. ఎఫ్. ఎస్. & ఐ. ఎ. ఎస్. పరీక్షలలో ఈ కింద తెలుపబడిన వారు ఉత్తీర్ణులైనారు: ఆర్. ఎస్. మూర్తి, రామస్వామి గోపాలస్వామి, జానకీ జానకయ్యస్వామి, కొలా మూధకరావు, కాలూరు రంగయ్య తల్లవాళ్ళ పల్లి జానకీనారాయణ, పాలెపు రామలింగయ్యశర్మ, బిమ్మిడిపట్ల సూర్యనారాయణ మూర్తి.

ఐ. పి. ఎస్. పరీక్షలో తూర్పుకడ వారు ఉత్తీర్ణులైనారు: రామస్వామి గోపాలస్వామి, కొయి మాధవరావు, కాలూరు రంగయ్య, సుహేంద్రరెడ్డి, పసుపులేటి ఆదినారాయణ, కొట్రపాటి సుబ్బసుందరేశన్, డి. వి. కృష్ణమూర్తి, అవసరాల వెంకటరమణరావు, మాచెపల్లి జానకీరామరావు వెంకటాచలం.

మొదటి రెండు పరీక్షలలో ఉత్తీర్ణులైనవారికి ఇచ్చే ఉద్యోగాలు ప్రస్తుతం 99 వున్నాయి. మూడో పరీక్ష ఉద్యోగాలు 41 వున్నాయి. వీటిలో మద్రాసులో 4, హైదరాబాదులో 4 వున్నాయి.

మీ పిల్లలు గిబ్స్‌ను వాడుచున్నారా?
గిబ్స్‌ను వాడు పిల్లలకు దాని రుచి నచ్చుతుంది-
ఇంపైన దాని వాసన అంటే వారికి మిక్కిలి ఇష్టము!
తల్లితండ్రులకు దాని ధర నచ

సింగరేణి బొగ్గుగనుల్లో 12000 మంది పనివారి సమ్మె

హైదరాబాదు, జూన్ 23: మొన్న ఆదివారంనాడు సింగరేణి బొగ్గు గని కార్మికుల యూనియన్ తీర్మానించిన మేరకు ఆగనిరో పనిచేసే దాదాపు 12000 మంది కార్మికులు ఇవాళ సమ్మె చేశారు. అయితే, విద్యుచ్ఛక్తి, నీటి సరఫరా సంస్థలూ, ఆస్పత్రులూ మున్నగు అవసరాలల్లోని పనివారిని మాత్రం యూనియన్ వారు ఈ సమ్మెలో పాల్గొనకుండా ఉండడానికి అనుమతించారు. వారివలన వారు యథాప్రకారం చేసుకొని పోవచ్చునన్నారు.

తుంగభద్రా ప్రాజెక్టు నిర్మాణం ముగింపు

[1 వ పేజీ తరువాయి]

సరకూ 6 కోట్లా 25 లక్షల రూపాయలు ఖర్చు పెట్టింది.

ఈ డాము నిర్మాణానికి, కాలువ త్రవ్వకానికి హైదరాబాదు వైపున కతే కాలువనున్నర సంవత్సరాల బట్టీ జరగుచున్నదనీ 80,000 మంది పనివారు రోజూ పనిచేస్తూ వచ్చారు. ఈ డాము నిర్మాణంలో ఒక్క హైదరాబాదు వైపునే 12,00,000 బస్తాల సిమెంటూ, 1,68,00,000 ఘనపుటడుగుల రాళ్ళు పుట్టుబడి జామ్రీ ఖర్చయినాయి.

దీని రిజర్వాయరు నీటిపరపు వైశాల్యం 188 చదరపుమైళ్ళు. దీనికింద ముంపిపోయే గ్రామాలు 78. అందులో హైదరాబాదు తీరున ఉంటే 38 గ్రామాల ప్రజలను వేరే స్థానాలకు సురక్షితంగా చేర్చవలసిన భారత సైనికదళాల సహాయంతో ఇప్పుడు చురుకుగా పాగిపోతున్నది.

యావత్తూ పూర్తి అయిపోయి: సమ్మట డాము ఎత్తు కనీసపు పునాది పైన 111 అడుగులు. జూలై 1 వ తేదీన కాలువ 14 వ మైలు దాకా నీళ్లు పరుగులు తీస్తుంది. అది 6000 ఎకరాల పొలానికి పరిపోతాయి.

కాలువ విషయంలో మద్రాసు వైపున జరిగినంతపని హైదరాబాదు వైపున ఎందుకు జరగలేదని అడుగగా ప్రభుత్వప్రతినిధి ఒకరు అందుకు ఈ క్రింది కారణాలను పేర్కొన్నారు: (1) మద్రాసులో పోల్చిచూస్తే హైదరాబాదుకు గల భూమికు పరిమితం; (2) మద్రాసువైపు కాలువయాత్తూ, ఇంచుమించు సమప్రదేశంలోనే వెళ్లిపోయింది. హైదరాబాదు వైపున అలాకాక మూడుమైళ్ల రిజర్వాయర్లూ, ఒక పొరంగమూ కట్టవలసి వచ్చింది. ఈ పొరంగమూ రిజర్వాయర్ల పని జరుగుచున్నది. త్వరలోనే అది పూర్తి అవుతుంది.

సూయజ్ సమస్య పరిష్కారావకాశం

(1వ పేజీ తరువాయి)

విశ్వాసం నెహ్రూకు పున్నట్లు ఇక్కడికి వార్తలు వస్తున్నాయి. దేశు నెహ్రూలో ప్రతికా విలేఖరులతో మాట్లాడుతూ నెహ్రూ ఈ ఆంగ్లో-ఈజిప్టియన్ తీరాదానుగూర్చి కొంత ప్రస్తావనగూడా చేశారు. ఈ సూయజ్ కాలువ సమస్యలో ఇండియాకు ఎంతో అవకాశముంది. అందువల్ల ఈ విషయాన్ని గూర్చి దేశు జనరల్ నజీబ్‌తో చర్చిస్తాను. ఇక తీరగా దాను ఈజిప్టు ప్రెసిడెంట్ పరిష్కారం చేసుకోవలసి వుంది. ఈజిప్టు సర్వం సహాధికారానికి అనుగుణంగా ఈ సమస్య పరిష్కారం కావాలి అప్పుడే ఇది తేలుతుంది అని నెహ్రూ అన్నారు.

గోదావరినదికి ఆకస్మాత్తుగా వరదలు

2 లక్షల కిమ్మత్ చేసే కలప వెదురు నష్టం

భద్రాచలం, జూన్ 23: రాజమండ్రినుంచి వచ్చిన వర్తమానంబట్టి గోదావరినదిలో శనివారం 20 వ తేదీ రాత్రి అకస్మాత్తుగ వరదలు వచ్చినట్లు తెలుస్తున్నది. ఆ పొయి ఉత్తర వరదలు రాకముందు రైల్వే వంతెన వద్ద ఎత్తు 42 అడుగులు వున్నది. వరదలు హెచ్చుటలేక నిన్న పుదయానికి నీరు 4½ అడుగులు పైకి లేచింది.

ఇలా అకస్మాత్తుగ రావడంవలన కలప, వెదురు, రెప్పలు చాలాభాగం అడవులనుంచి కొట్టుకు పోయినవి. సుమారు రెండు, మూడు లక్షల రూపాయల నష్టం సంభవించినదని అందరూ వేయబడుతున్నది. ఈ పొయిన గ్రామ మూలాలుగా రాజమండ్రి వర్తకులు భద్రాచలం అడవులనుంచి తెప్పించుకుంటూ వుంటారు. (సి. టి. ఐ.)

కార్మిక సంఘాలలో ఐక్యత అవసరం

ప్రభుత్వ ప్రెస్ వర్కర్ల రజతోత్సవ సభలో రాజాజీ ఉద్బోధ

మదరాసు, జూన్ 26: కార్మికులు స్పర్ధ, ఈర్ష్య మాని ఐకమత్యంతో వ్యవహరించాలని ముఖ్యమంత్రి శ్రీ చక్రవర్తి రాజగోపాలాచారిగారు నిన్న పాయంత్రం గవర్నమెంటు ప్రెస్ పనివారల యూనియన్ రజతోత్సవము వార్షిక సమావేశమునకు అధ్యక్షతవహిస్తూ విన్నవించారు.

ఒకే సంస్థలో 2 యూనియన్లు యుంటేవాటి మధ్య స్పర్ధలవల్ల పనివారి యోగక్షేమానికి భంగంకలుగటానికి అవకాశముండునని యూనియన్లు ఒకటితో నొకటి పోటాడకొంటూ ఉంటే సమయంలో ప్రభుత్వానికి విరామం కలుగుతుందని శ్రీ రాజాజీ చమత్కారంగా అన్నారు. ఈ విషయం తెలుసుకొని పైవా యూనియన్లు ఏకముగా కలిసి వ్యవహరించడం మంచిదని ఆయన అన్నారు.

శ్రీ టి. చెంగల్వరాయన్ గారు యూనియన్ అధ్యక్షుడు స్వాగత వచనములు పలుకుతూ 25 ఏండ్ల నుండి యూనియను కీర్తివంతముగా పదు పదుచున్నదని పనివారు తమ విద్యుక్త ధర్మము మరు భాధ్యతలను ప్రకటముగా నిర్వహిస్తున్నారని అన్నారు.

విద్యా మంత్రి డా॥ యం. వి. కృష్ణరావుగారు సమావేశ ప్రారంభోత్సవం జరుపుతూ రాష్ట్ర మంతటిలో గవర్నమెంటు ప్రెస్ అన్ని ముద్రణాలయాలకంటే గొప్పదని 2400 మంది పనివారు అందులో పనిచేయుచుండి శ్రీలు కూడా యీ ముద్రణాలయములో పని చేస్తున్నారని చెప్పారు.

శ్రీ యం. భక్తవత్సలంగారు ప్రెస్ వర్కర్లకు తమ కష్టాలుగూర్చి అనేక కోర్కెలు ఉన్నప్పటికీ అని ఎంతవరకు ప్రజల పన్నులనుండి సంతృప్తి పరచ వీలౌతుందనే సంగతిని తెలిసికొని వ్యవహరించాలని హితవొసగారు.

ముఖ్యమంత్రి శ్రీరాజగోపాలాచారిగారు గవర్నమెంటు ప్రెస్ 121 యేండ్లనుండి ఉంటున్న విషయంగూర్చి ప్రతి పనివాడు గర్వపడవచ్చునని యిటీవల 25 యేండ్లనుండి యేవైనా స్వల్ప స్పర్ధలు విభేదాలు ఉన్నట్లయితే వాటిని మరవాలని చెప్పారు. శ్రేయోయూనియనులందు కార్యవర్గములందు పదవులకు ఎన్నికలు జరపడమే పోటీకి ముఖ్య కారణమౌతుందని అందరూ ఏకముగా కలిసి వ్యవహరించటానికి ప్రయత్నించాలని చెప్పారు.

సమావేశంవారు పనివారల కష్ట సుఖాలకు సంబంధించిన కొన్ని తీర్మానాలు గావించారు. తీర్మానాలను యూనియన్ కార్యదర్శి శ్రీ యస్. గోవిందస్వామిగారు ప్రతిపాదించారు.

ఇటీవల మద్రాసు వ్యవసాయసంఘం శ్రీ చెజర్లా రాయచంద్రారెడ్డిగారి అధ్యక్షతన సమావేశమైనపుడు, గ్రామోద్ధరణ శాఖామంత్రి ఎస్. వి. పి. పట్టాభిరామారావుగారు ప్రసంగిస్తున్న దృశ్యం



రాజమహేంద్రవరంలో పురపాలకసంఘంవారున్ను, ఆంధ్రగానకళాపరిషత్తువారున్ను ప్రాంతీయ ద్వారం వెంకటస్వామినాయుడుగారిని సన్మానించిన సందర్భంలో తీసిన ఛాయాచిత్రం



అన్నవరం ఆలయాధికారశాలయానికి కంసస్థానము చేయుటకై వెళ్లినప్పుడు మంత్రి శ్రీ వెంకటస్వామినాయుడు ప్రభృతులకు పురప్రముఖుల స్వాగతం



చెరువుపల్లి హైస్కూలు ఎలిమెంటరి పాఠశాల నూతన భవన ప్రారంభోత్సవ సమావేశం

డాక్టర్ ముఖర్జీ ఆకస్మిక మృతి

(1 వ పేజీ తరువాయి)

బోర్డువారు సెలవు ప్రకటించారు. భారత రాజధాని ఢిల్లీ దుకాణాలన్నీ మూసివేశారు. వ్యాపారం అంతా స్తంభించి పోయింది. డా॥ ముఖర్జీ మరణ వార్తను గూర్చిన వివరాలకోసం జనవీధుల్లో సంపులు సంపులు మూగారు. ఢిల్లీ రాష్ట్ర ప్రభుత్వంవారు నగరం అంతటా పోలీసు బందోబస్తు చేశారు.

జీవిత సంగ్రహం

డా॥ శ్యాంప్రసాద్ ముఖర్జీ ఆకస్మిక మరణంవల్ల భారత రాజకీయ రంగంలో అత్యంత ప్రముఖవ్యక్తి ఒకరు లేకుండాపోయినారు. కేవలం అపారమయిన వాగ్ధోరణివల్లనూ, అతి తీక్ష్ణమయిన మస్తిష్కవల్లనూ, ఆయన భారత పార్లమెంటులో నేషనల్ డెమాక్రటిక్ గ్రూప్ అనే ప్రతిపక్ష పక్షానికి నాయకత్వం వహించారు. ఆయన ఏవిషయాన్ని చెప్పదలచుకున్నా అంతా శ్రద్ధతో ఆలకించేవారు. నేషనల్ డెమాక్రటిక్ గ్రూప్‌లో హిందూమహాసభ, అకాలీదళ్, జనసంఘ్, కామన్వీల్, తమిళనాడు టాయిలర్స్ పార్టీలో కొందరు, స్వతంత్రులు ఉన్నారు.

డా॥ ముఖర్జీ తన వయస్సుకన్నా పెద్దవాడుగా కనిపిస్తాడు కాని వయస్సు మాత్రం 52 సం॥రే. కలకత్తా యూనివర్సిటీ అభివృద్ధిలో అతి ప్రధాన పాత్రవహించిన సర్ ఆశుతోష్ ముఖర్జీకి ఈయన పుత్రుడు. భవానీపూర్, కలకత్తాలలోనూ, లండన్‌లోనూ బ్యాయశాస్త్రం చదివి, కలకత్తాలో వృత్తిని ప్రారంభించారు.

కలకత్తా విశ్వవిద్యాలయంలో 1924 నుంచీ 'ఫెలో'గా ఉండి 1934-38 మధ్య వైస్ ఛాన్సెలర్ గా కూడా పనిచేశారు. 1929 లో బెంగాల్ లెజిస్లేటివ్ కౌన్సిలుకు ఎన్నికై, తరవాత కాంగ్రెసు సభ్యులందరితో పాటు రాజీనామా ఇచ్చారు. తరవాత మళ్లీ ఎన్నిక అయి, 1937 వరకూ సభ్యుడుగా నే ఉన్నారు.

అతరవాత ఆయన బెంగాల్ ఏసెంబ్లీకి ఎన్నిక అయి, 1941-42 లో, ఫజ్లుల్ హక్ మంత్రివర్గంలో ఆర్థిక మంత్రిగా పనిచేశారు కాని, తరవాత అభిప్రాయ భేదాలవల్ల రాజీనామా ఇచ్చారు.

భారతరాజ్యాంగ పరిషత్సభ్యులుగా ఎన్నిక అయి పండిత నెహ్రూ ప్రథమమంత్రి వర్గంలో సభ్యులుగా ఉన్నారు తూర్పుబెంగాల్ హిందువుల సమస్యపై భారతప్రభుత్వ వైఖరితో ఏకీభవించక పరిశ్రమల వాణిజ్య శాఖామంత్రి పదవికి 1950 లో రాజీనామా ఇచ్చారు.

ఆయన ఎక్కువకాలం ఒక రాజకీయ పక్షాన్ని అంట పెట్టుకుని మూర్పోలేదు ఉన్నవాటన్నిటిలోనూ ఒక్క హిందూమహాసభలోనే ఆయన ఎక్కువకాలం ఉన్నారు. భాగల్పూర్ సమావేశానికి అధ్యక్షులయినప్పుడు మహాత్మా గాంధీజీ హత్య జరిగినవరకూ అందులో ఉండి, ఆ హత్యతో అందులోనుండి బయటికివచ్చి, కాంగ్రెసు ప్రమాణ పత్రంమీద సంతకం చేశారు. కాని 1950 లో తూర్పుబెంగాల్ విషయమై పదవివచ్చి నెహ్రూ-లియాకత్ ఒప్పందానికి విరుద్ధంగా కాంగ్రెసు మంత్రి మళ్లీ తప్పకున్నారు. అతరవాత జనసంఘాన్ని స్థాపించారు పార్టీస్థాపట్ల కడిపంగా వ్యవహరించాలని వాదిస్తూ వచ్చారు.

కాశ్మీర్‌లో ప్రజాపరిషత్ ఆందోళనను బలపరుస్తూ జరిగిన ఆందోళనలో భారత ప్రభుత్వాధికారులతో ఆయన సంఘర్షణకు దిగారు. కిందటి మార్చిలోలో ఢిల్లీలో అరెస్టయి సుప్రీంకోర్టులో విడుదల అయినారు.

మే 11 వ తేదీన అనుమతిలేకుండా కాశ్మీరులో ప్రవేశించడానికి ఆయన ప్రయత్నించి, అరెస్టయి శ్రీనగర్ లో నిర్బంధించబడ్డారు

తనిర్బంధంలోనే ఆయనకు పూర్ణవ్యాధివచ్చి అకాలమరణం చెందటం సంభవించింది.

డా॥ ముఖర్జీకి ముగ్గురు పోదలు-జస్టిస్ రామప్రసాద్ ముఖర్జీ ఇందులో ఒకరు. తల్లి, ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. ఆయన భార్య 20 సం॥ల కిందటే మరణించింది.

ఆకస్మిక మరణం

న్యూఢిల్లీ, జూన్ 23: నిన్న పాయంకాలంవరకూ డా॥ ముఖర్జీ దేహస్థితి మామూలుగానే ఉన్నదనీ, తన న్యాయవాది శ్రీ కేదీగారికి కొన్ని విషయాలను చెప్పారనీ శ్రీ నగర్ పి. టి. ఐ. విలేఖరి టెలిఫోన్ ద్వారా తెలియజేస్తున్నాడు. తన ఆరోగ్యం గురించి ఆందోళనపడక్కర లేదనీ, చికిత్సకు మరుచి ఏర్పాటు చేయబడినదనీ ఆయన కలకత్తాలోని తన సోదరునికి టెలిగ్రాంకూడా పంపించారు.

ఆయన పరిస్థితి తీసుకుని కాశ్మీర్ ప్రజాపరిషత్ నాయకుడు ప్రేమనాథ్ డోగ్రా, ఆయనతో పాటు అరెస్టయిన జనసంఘ నాయకులు గురుదత్, టేక్‌చంద్‌లు కలిసి భారతి విమానదళ విమానంలో ఇండియాకు బయలుదేరినట్లు వార్తవచ్చింది.

వివిధప్రాంతాల్లో హర్తాళ్

న్యూఢిల్లీ, జూన్ 23: ఢిల్లీ ముఖ్య వీధుల్లో ఉన్న దుకాణాలన్నీ డా॥ ముఖర్జీ మృతికి సంతాప చిహ్నంగా నేడు మూసివేయబడినవి. స్టాక్ ఎక్స్ఛేంజిలన్నీ మూయబడినవి.

నలుపట్టీలను ధరించిన జనసంఘ వలంటీర్ సంఘాలు నగరంలో అక్కడక్కడ తిరుగుతున్నవి. ఒక ప్రాంతంలో ప్రదర్శనదారులకూ, పోలీసులకూ ఘర్షణజరిగి, కొందరుపోలీసుల గాయపడ్డట్టు తెలుస్తున్నది. కొందరు అరెస్టయినారు. నగరంలో ముఖ్యప్రాంతాలన్నిటిలోనూ పోలీసు కాపలా ఏర్పాటుచేయబడ్డది.

నేటి సాయంకాలం సంతాపసూచకంగా బహిరంగసభ ఒకటి జరుగుతుంది.

కలకత్తాలో ప్రభుత్వధినేతలన్నిటిమీదనూ జాతీయపతాకం సగానికి దింపబడ్డది. ఈనాడు అన్ని ప్రభుత్వ కార్యాలయాలూ మూసివేయబడినవి. కలకత్తా, బొంబాయి స్టాక్ ఎక్స్ఛేంజీలు మూయబడ్డవి.

కలకత్తాలో మరణవార్త తెలియగానే వందలకొలదిజనంఆయనఇంటికి వెళ్లివిషయంతెలుసుకోగోరారు. ఆ వార్త నిజమేనని ఒక బోర్డుమీద వ్రాసి ప్రదర్శించవలసి వచ్చింది. డా॥ శ్యాంప్రసాద్ శరీరం నేటి సాయంకాలం 5 గంటలకు కలకత్తా చేరుతుందని తెలుస్తున్నది. పెద్ద కుమారుడు ఆశితోష్ ముఖర్జీ పాట్నానుంచిసిలిపించబడ్డాడు.

వివిధ వర్గాల సంతాపం

డా॥ ముఖర్జీ అకస్మిక మృతికి తమ సంతాపాన్ని వెల్లడిస్తూ భారతీయ జనసంఘ కార్యదర్శి పండిత మౌళీచంద్ర శర్మ, ప్రజాసోషలిస్టు నాయకుడు ఆశోక్ మెహతా, హిందూమహాసభాధ్యక్షుడు ఎస్. వి. ఘాటర్, విజయక పార్టీకార్, రామరాజ్య పరిషత్ నాయకుడు స్వామి కరపాత్రీజీ, పెజెంట్స్ వర్కర్స్ పార్టీనాయకుడు ఎస్. ఎస్. మోరే, అఖిల భారత ప్రతికా సంపాదక సభాధ్యక్షుడు ఎ. డి. మణి, ఎం. ఆర్. జయకర్ బొంబాయి కాంగ్రెసు నాయకుడు పాటిల్ ప్రభృతులు ప్రకటనలు చేశారు.

పూనా విశ్వవిద్యాలయం, కలకత్తా విశ్వవిద్యాలయం నేడు మూసివేయబడినవి.

ఆజాద్ ప్రకటన

న్యూఢిల్లీ, జూన్ 23: డా॥ శ్యాంప్రసాద్ ముఖర్జీ మరణ కారణాలను వివరిస్తూ భారత విద్యామంత్రి మౌలానా ఆజాద్ పేడిక్కడ ఒక ప్రకటన చేశారు. అది ఈ విధంగా ఉన్నది: -

డా॥ ముఖర్జీ మృతికి ఆజాద్ తీవ్ర సంతాపాన్ని వెల్లడించారు. తమకుగల రాజకీయ విభేదాలన్నిటినీ మృత్యువు పరిహరించేసిందనీ, తమ కిప్పుడు కనిపిస్తున్నదల్లా ఆయన జీవితానికి చేసిన సేవ, ఆయనకు తృప్తినుగూర్చేనని ఆజాద్ అన్నారు.

డా॥ ముఖర్జీ కుటుంబానికి హార్దిక సానుభూతిని తెలిపారు.

రాజాజీ సంతాపం

కలకత్తా, జూన్ 23: మదరాసు ముఖ్యమంత్రి శ్రీ సి. రాజగోపాలాచారిగారు పశ్చిమ బెంగాలు ముఖ్యమంత్రి శ్రీ బి. సి. రాయ్ గారికి పంపిన సానుభూతి సందేశంలో ఇలా చెప్పారు.

డా॥ శ్యాంప్రసాదు ముఖర్జీగారి ఆకస్మికమరణము వర్ణింపలేనంత సంతాపము కలుగజేసింది. ఆయన కుటుంబమునకు నాఅత్యంత మనఃపూర్వక సానుభూతిని అందజేయాలని కోరుచున్నాను. నాతో పనిచేసినదినుండి నను ప్రతిపక్షంలోనుండినను ఆయన అత్యంత స్నేహపాత్రుడై యుండేవాడు. ఆయన మృతి నాకు చాలా విచారము కలుగజేసింది. మహామహుడు అకుటోష్‌మరణి డా॥ శ్యాంప్రసాద్ వల్లకూడా బెంగాలు ఖ్యాతి హెచ్చింది. బెంగాలుకు కలిగిన సంతాపములో నాకు కూడా భాగంఉన్నది.

పార్లమెంటుకు కృపలానీ ఎన్నిక

పూర్ణియా, జూన్ 23: పార్లమెంటుకు పూర్ణియా-భాగల్పూర్ ద్విసభ్యనియోజకవర్గానికి జరిగిన ఉపఎన్నికలో ప్రజాసోషలిస్టు అభ్యర్థులు ఆచార్య కృపలానీ, శేరాయ్ ముసుర్ గారు ఇద్దరూ ఎన్నిక అయినట్టు నేడు అధికారికంగా ప్రకటించబడ్డది.

మదరాసు ధరలు

మదరాసు, జూన్ 23:

బంగారం-బెండి నేటిమధ్యాహ్నం 1 గంటకు చదరపు 1-8 ఎడ్వర్డుబొమ్మ పేల్చుటాక్సుతో సహా	రు. 59-12-0
పెట్టాబంగారు తులం	రు. 98-4-0
రూపాయి బంగారు	రు. 91-4-0
వీసువెండి తులం 100 కి రెడి	162-8-0

వేరుశనగ:

(581 పౌ॥ 1-8 ఎక్సుపోర్టా గిడ్డంగులు మెడిసిన్- సెల్సుటాక్సుతో సహా)

కొత్తి పరకు "పర్కా"	రు. 282-285
వేరుశనగనూనె ఎక్సు పెల్లరీ టిలోఖ్ (500పౌ.) రెడి చిల్లరధర	రు. 470.472
పింకాయినూనె (87½ పౌనుల గట)	
అంబుమూర్కు	రు. 88-8-9
ఎం.ఎస్. బ్రాండ్ డబ్బా	83-8-9
ఎబరెస్టు ,,	రు. 88-0-9
సీలం లోటస్ స్పెషల్ బ్రాండ్	87½ పౌ. 25-0-9

ఆముదం

500 పౌనులు గల బారుకు ఒకటికి తిరుపత్తూరు	రు. 820-0-0

పప్పుదినుసులు

పామర్లకోట	రు. 90-4-9, 90-8 9
కాన్పూరు	రు. 90-0-9, 91-0-9

హైద్రాబాద్ మార్కెట్ ధరలు

(పప్పయిదాదు సుబ్బా బుచ్చయ్య గారి వంకచేశం.)

హైద్రాబాద్, జూన్ 23:

బంగారం తు. 1-8	91-4-0
వెండి 100 తు.	160-4-0
పసుపుపల్లా	80.97-0-0
పెసలు	62-64-0-0
కందులు	48-8-0-48-0-0
మినుములు	69-0-0-70-0-0
బంగాళదుంపలు	52-8-0 58-0-0
ఉలవలు	85-8-0-86-8-0
కందిపప్పు పెద్దది	60.0-0
కందిపప్పు చిన్నది	57-0-0
పెసరపప్పు	88-89
మినప పప్పు	95-100-0-0
వేరుశెనగపప్పు	107-12-0-108-4-0
ఆముదాలు	59-10-0
చింతపండు	88-0-0-94-0-0
మిర్చి	180-0-0-204-0-0
శనగలు	50-0-0-52-8-0
ధనియాలు	10-0-0-10-8-0
ఆవాలు	11-8-0
ఉల్లిగడ్డలు	84-0-0-86-0 0
నువ్వులు	95-105

బొంబాయి మార్కెట్

బొంబాయి, జూన్ 23. ఇవాళ బొంబాయి మార్కెట్ ధరలు ఈ విధంగా వున్నవి.

వెండి (100 తు.)	159-10-0
బంగారం (1 తు.)	91-10-0
వాపరిస	59-0-0

కలకత్తా మార్కెట్ డా॥ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ మృతివల్ల మూసివేయబడ్డది. బొంబాయి మార్కెట్ కూడా తెరచిన కొంతసేపటికే మూయబడ్డది.

జూన్ 26
ఆంధ్రదేశమంతా విడుదల!
వినోదా వారి
దేవదాసు
దర్శకత్వం...వేదాంతం రాఘవయ్య
సావిత్రి
లలిత
నాగేశ్వరరావు
రంగారావు
సి.యస్.ఆర్.
పేకేటి

Edited, Printed & Published by S. Sambiah Pranda at the Andhra Patrika Press, No. 7, Thambu Chetty St, Madras.